వెంకయ్య, తా

ఆంధ్రవ్యాకరణము

చెన్నపురి, 1916

Record no. 95

Veṅkayya, Tā

Āṃdhravyākaraṇamu

Cennapuri, 1916

Record no. 95

Bibliographic Record Target

వెంకయ్య, తా.
ఆంధ్రావ్యాకరణము / తా. వెంకయ్య.- 3.ముద్రణ. - చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1916.
68, (1) p. ;17 cm.
Record no. 95

Veṅkayya, Tā.
Āṃdhrāvyākaraṇamu / Tā. Veṅkayya.- 3.Mudraṇa. - Cennapuri: Vāviḷḷa rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1916.
68, (1) p. ;17 cm.
Record no. 95

F

UGU GR MAR

THE USE OF SCHOOLS

BY

T. VENKAYYA.

ంధ్ర వ్యాకరణము.

తా. వెంకయ్యచేత

చేయఁబడినది.

చెన్నపురి:

రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్రకటితము.

ed by the Director of Public Instruction

MADRAS.

Ramaswamy Sastrulu & Sons

292, ESPLANADE.

1916.

Third Edition.—5,000 Copies.

... గ్రంథావళి

...రతరమణీమణులు, స్త్రీరత్నముల చారిత్రలు			
డిటో 2-వ భాగము	...		
సంగ్రహరామాయణము, సులభశైలి	...		
సంగ్రహభారతము	...		
పంచతంత్రము	...	0	
నీతిచంద్రిక, చిన్నయసూరికృతము	...	0	8
భోజకాళిదాసకథలు	...	0	12
ఐదుగురుదొంగలకథలు	...	0	6
సంస్కృతనాటకకథలు	...	1	4
దక్కనుపూర్వకథలు	...	1	8
ఈసపునీతికథలు, ప్రతిమలతో, 1-వభాగము		0	[illegible]
డిటో ?-వభాగము		[illegible]	[illegible]
...చార్యులకథలు	...	0	6
విక్రమార్కునికథలు	...	0	8
భోజునికథలు	...	0	8
తెనాలిరామలింగనికథలు	...	0	4
సనేత్వవిజయము	...	0	
...జర్షి, శ్రీ రవీంద్రనాథఠాకూరుగారి నవలకు తెనుగు		0	[illegible]
...భాయి నవల	...	0	12
... ,,	...	0	8
...యము ,,	...	1	4
... ,,	...	0	4
,,	...	0	8
...ర. నవల	...	0	12
ల ,,	...	0	12

ELUGU GRAMMAR

OR THE USE OF SCHOOLS

BY

T. VENKAYYA.

ంధ్ర వ్యాకరణము.

తా. వెంకయ్యచేత

చేయఁబడినది.

చెన్నపురి:

రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచేఁ

ప్రకటితము.

1916

d by the Director of Public Instruction.

MADRAS:

Ramaswamy Sastrulu & Sons.

Third Edition:—5,000 Copies.

ఆంధ్రవ్యాకరణము.

సంజ్ఞాపరిచ్ఛేదము.

౧. శబ్దసిద్ధి లోకంబువలనఁ దెలియును.

౨. శాస్త్రంబు నియమము కొఱకు.

౩. సంస్కృతంబు ఆద్యప్రకృతి.

౪. ప్రాకృతంబు ద్వితీయప్రకృతి.

౫. ఆంధ్రభాష వికృతి.

౬. సంస్కృతభాషను వర్ణంబులు ౫౦.

అందు అచ్చులు ౧౬.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ

అం అః.

ఇందు హ్రస్వములు ౫.

అ ఇ ఉ ఋ ఌ.

దీర్ఘములు. ౯.

ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ

ం ఇది అనుస్వారము.

ః ఇది విసర్గము.

హల్లులు ౩౮.

క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న,
ప ఫ బ భ మ, య ర ల వ
శ ష స హ ళ

కకారము మొదలు మకారముదనుకనుండు వర్ణములు
స్పర్శము లనఁబడును.
ఇవి యైదువర్గములుగా భాగింపఁబడును.

కఖగఘఙ............కవర్గము.
చఛజఝఞ............చవర్గము.
టఠడఢణ............టవర్గము.
తథదధన............తవర్గము.
పఫబభమ............పవర్గము.
యరలవ............ఇవి అంతస్థములనఁబడు.
శషసహ............ఇవి ఊష్మములనఁబడు.
అఆకఖగఘఙహః...వీనికి ఉత్పత్తిస్థానము కంఠము.
ఇఈచఛజఝఞయశ............తాలువులు.
ఋౠటఠడఢణరష............మూర్ధము.
ఌౡతథదధనలస............దంతములు.
ఉఊపఫబభమ............ఓష్ఠములు.
ఙమఞణన............నాసిక.

ఏ ఐ.........వీనికి ఉత్పత్తిస్థానము కంఠతాలువులు.
ఓఔ............................కంఠోష్ఠములు.
వ............................దంతోష్ఠములు.
ం............................నాసిక.

౨. ప్రాకృతభాషకు వర్ణములు ౪౦.

అచ్చులు ౧౦.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః.

హల్లులు ౩౦.

క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ ణ త థ ద ధ న
ప ఫ బ భ మ య ర ల వ స హ ళ.

కొఱవడిన వర్ణంబులు ౧౦.

ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష.

౩. దేశ్యతద్భవాత్మక మగునాంధ్రభాషకు
వర్ణంబులు ౩౬.

అచ్చులు ౧౪.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం.

హల్లులు ౨౨.

క గ చ ౘ జ ౙ ట డ ణ త ద న ప బ మ
య ర ల వ స హ ళ.

౯. అనాద్యంబులగు వర్ణంబులు ౬.

ఎ ఒ ఁ చె జె ఱ.

౧౦. ఋ ౠ ఌ ౡ ః ఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ థ ధ ఫ భ శ ష
ఇవి తత్సమాన్య దేశ్యంబులం గలసి యాంధ్రంబునం జేరు చున్నవి.

ఉ.ఋభభుఁడు-ఖచరుఁడు-ఘనుఁడు-ఠవర-ఢాక మొదలైనవి.

అభ్యాసము.

క చ అ ట ఈ ఊ ఋ ర ల శ ష ప య హ

ఖ ఘ ఙ గ అ ౠ ౡ ఏ ఌ జ ఞ ఝ థ ద

త ధ మ ఫ భ ప బ ఇ ఉ ఏ ఓ ఐ ఔ ః ం ఁ

ఎ ఒ క్ష న స శ చ జ ఛ ట ణ ఠ ళ.

ఇం దచ్చు లెవ్వి? హల్లు లెవ్వి? పరుషము లెవ్వి? కంఠ్యము లెవ్వి? దంత్యము లెవ్వి? దీర్ఘము లెవ్వి? హ్రస్వము లెవ్వి? స్పర్శము లెవ్వి? కవర్గమును జెప్పుము. అనునాసికములను జెప్పుము. అంతస్థములను జెప్పుము. శ ష స హ ఈవర్ణముల కేమి పేరు? శుద్ధాంధ్రభాషావర్ణము లెవ్వి? ప్రాకృతమునకుఁ దగ్గిన వర్ణము లెవ్వి? దేశ్యతద్భవాత్మకమగునాంధ్రభాషకువర్ణము లెన్ని? అవి ఎవ్వి? ఖ ఛ భ ఋ మొదలయినవి తెనుఁగున నెట్లు చేరును? క కార మెచటఁ బుట్టినది? విసర్గమునకు జన్మస్థాన మెద్ది? అనుస్వార మెచటఁ బుట్టినది?

---

౧౧. పూర్ణము ఖండము అని అనుస్వారము ద్వివిధము.

పూర్ణమునుఖండమును ఒక్కొక్కటియు సిద్ధము సాధ్యము నని ద్వివిధము.

అందము-చందము......సిద్ధపూర్ణోదాహరణములు

చెందొవ-కెందమి......సాధ్యపూర్ణోదాహరణములు.

కలఁగి - తొలఁగి......సిద్ధఖండోదాహరణములు.

వచ్చెఁగమలాతుఁడు
మెచ్చెఁదామరసాతుఁడు. } సాధ్యఖండోదాహరణములు.

౧౨. బిందువుతత్సమవ్యతిరిక్తము లయినయాంధ్రశబ్దముల యందుఁ బరుషసరళంబులకు ముందుగా నుండునుగాని తక్కిన వర్ణములకు ముందుగా నుండదు.

౧౩. హ్రస్వముమీఁదనున్న అరసున్న వైకల్పికముగానిండు సున్న యగును. ఉ. కలఁగి-కలంగి. చెలఁగి - చెలంగి దీర్ఘము మీఁదఁ గలిగినది అరసున్నగానే యుండును. ఉ. తాఁజెప్పె-నేఁ జదివితి.

౧౪. అఁట-ఇఁక-చుఁడు అను శబ్దంబులందక్క మొదటి హ్రస్వంబుమీఁద అరసున్న యుండదు.

అభ్యాసము

ఈ క్రింది శబ్దములలోని సిద్ధ సాధ్య బిందువులను చెప్పుము- లేక - వ్రాయుము.

ముందు - గొంది- పంట - చుంచు- చెంక - చెంచు-చెందిరము - చేఁతరాసి - కలఁత - జంగము- వెలుఁగు- పాఁడి-పాఁతు- గందము- చేఁప- చెంగలువ- కెందమ్మి- పొంబనఁటి- నేఁతగాఁడు - వచ్చెఁగమలాక్షుఁడు - చూచెఁదమ్ములను.

౧౩, య - ర - ల - వ ఈ యక్షరములు లఘువులు అలఘువులు అని రెండు విధములు గలవి.

అచ్చుకంటెఁ బరమయిన అచ్చునకు వచ్చిన యకారము లఘువు. ఉ. (మేన-అత్త) మేనయత్త.

తక్కినవి అలఘువు. ఉ. చాయ - కాయ - బయలు - మొ.

అరదము-అరుదు - ఇత్యాదులయందలి రేఫము అలఘువు.

కలఁత - చలము - వలస - ఇత్యాదులయందలి లకారము లఘువు.

బహువచనము పరమయినప్పుడు - ర - ల - డ ఈ వర్ణములగు ఆదేశముగావచ్చిన ళకారము అలఘువు. ఉ. ఏళ్లు- గోళ్లు- పాళ్లు - త్రాళ్లు - మొ.

ప్రథమమీఁది పకారమునకు ఆదేశముగా వచ్చిన వకారము లఘువు. ఉ. (రాముఁడు పలికె) రాముఁడు వలికె. (చెట్టు పడె) చెట్టువడె. మొ

తక్కినవి అలఘువు. ఉ. చేవ-కావరము. మొ.

యలవలకు లఘుత్వాలఘుత్వములు సంస్కృత ప్రాకృత వ్యాకరణములయందును గలవు. రేఫము తెనుఁగుభాషయందు మాత్రము ద్వివిధము.

అభ్యాసము.

ఈ క్రింది పదములనుండు లఘ్వలఘువులయిన యరలవల నేర్పరింపుము.

నాయకము - పాయగము - చీయనుట - రామయ - చేయియిచ్చెను-గుసగుసు-తెరఁగు - తరకలు - చారపప్పు - రాయంచ-రాలుట - రారా - పోరా - తొలుకరి - నిలుకడ - కులుకుట-రాళ్లు - బళ్లు - కోళ్లు - ఏళ్లు - సిళ్లు - వడియము - వరుస-వదినె-వాకిలి - నారువోసినవాఁడు నీరువోయకమానఁడు - అతఁడు వడియె.

౧౬. భూతార్థకక్రియాపదములయందునుతద్ధర్మార్థకక్రియాపదములయందును నుండు యకార మెత్వము గలది. భూ-ఉ. కనియెన్ - చనియెన్. త - ఉ. కనియెడున్-చనియెడున్. కనియెడు - చనియెడు.

౧౭. ఉయ్యెల - పయ్యెద - తాయెతు ఈ మూఁడు శబ్దములయందున్న మధ్య యకార మెత్వముగలది.

౧౮. ఆంధ్రభాషయందుఁ బదాదిని ణకార యకార ళకారములును-ఉ ఊ ఒ ఓ వీనితోఁ గూడిన వకారంబును లేవు. ఉ. ఇతఁడు-ఈతఁడు-ఉయ్యెల-ఉంగరము - ఊరు - ఓగిరము. మొ.

౧౯. తాలవ్యములు - దంత్యములు అని చజలు రెండువిధములు గలవి.

ఇ ఈ ఎ ఏ వీనితోఁ గూడినవి తాలవ్యములు. ఉ. చిగురు-చీర - చెంగు - చేప; జిగి - జీతము - జెముడు - జేగురు.

అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ వీనితోఁ గూడినవి దంత్యములు.

ఉ. చవి-చాన - చుట్టము - చూపు - చొప్పు-చోటు - చౌక
జత-జాతర - జున్ను - జూదము - జొంపము - జోలి - జౌకు.

సంస్కృత ప్రాకృతములయందుఁ దాలవ్యములే కాని దంత్యములు లేవు.

౨౦. దంత్యతాలవ్యములైన చ జ లకు యతిప్రాసములయందు మైత్రిగలదు.

ఉ. వేదలేటిబంగారుజలసహంబులతూండ్లు - రాచవారు వడసి రాచరించి.

అభ్యాసము.

ఈక్రింది పదములనుండు దంత్యతాలవ్య చజలను వ్రాయుము-లేక-చెప్పుము. చుక్క-చీమ-చొక్కము - జన్నెడ - జాణ-జున్ను-జడ్డిగము-జిత్తు-జంతిక-జూటు - చయ్యన - చలి జిలకఱ-జిల్లేడు-జల్లి-జేన-జొంపము-జొన్నలు.

సంజ్ఞలు.

౨౧. ప్రాతిపదికము. నామము. ఉ. రామ - కృష్ణ గోవింద. మొ.

ప్రత్యయము వర్ణకము. ఉ. డు-ము-వు-లు, మొ.

ధాతువు క్రియ. ఉ. పోషించు-భరించు-కొట్టు-తిట్టు. మొ.

అచ్చులు ప్రాణములు. అనుస్వారము బిందువు. ఏ ఓ లు వక్రములు. ఐ ఔ లు వక్రతమములు.

హల్లులు ప్రాణులు. క చ చ ట త ప లు పరుషములు. గ జ జ డ ద బ లు సరళములు. తక్కినవర్ణములు స్థిరములు. నకారము ద్రుతము.

౨౨. సుబంతములు-తిఙంతములు - క్త్వాంతములు - తుము న్నంతములును ఈభాషయందుఁ బ్రయోగింపఁ దగవు. సు - ఉ. రామః-కృష్ణః మొ. తి-ఉ. భవతి-యాతి. మొ. క్త్వ - ఉ. భుక్త్వా-త్యక్త్వా. మొ. తు-ఉ. గంతుమ్-యాతుమ్. మొ.

౨౩. అవి అనుకరణమందుఁ బ్రయోగింపనగును. రామః అని-భుక్త్వా అని-గంతు మని. మొ.

---

౨౪. కళలు ద్రుతప్రకృతికములు అని తెనుఁగుశబ్దములు రెండు విధములు గలవి.

ద్రుత మంతమందు లేని శబ్దములు కళలు. ఉ-డు-ము-వు-లు అను ప్రథమావిభక్తియు, కూర్చి-కై-పట్టి-యొక్క విభక్తులును, పోషించితివి, - పోషించిరి ఇత్యాది మధ్యమపురుష క్రియలును, పోషించుచున్నారు-పోషించిరి ఇత్యాది రేఫాంత క్రియలును, పోషించుచున్నాము, పోషించితిమి ఇత్యాదిమాంత క్రియలును, ఇంచుక-కొంచెము ఇత్యాది కించిదర్థకములును, బళి-బాపురె ఇత్యాది ప్రశంసనార్థకములును, ఔర - ఆహా ఇత్యాది ఆశ్చర్యార్థకములును, అక్కట - కటకట ఇత్యాది సంతాపార్థకములును,అప్పుడు అనుతదార్థకమును,ఎప్పుడుఅను యదార్థకమును, ఏమి అను కిమర్థకమును, ఆ-ఎ-ఏ అను ఏవార్థకములును, ఊరక - మిన్నక-అను తూష్ణీమర్థకములును, కద. కదా అను కిలార్థకములును, నుతించి-నుతింపక ఇత్యాదిక్త్వార్థక ములును. మొ.

ద్రుతమంతమందుఁగల శబ్దములు ద్రుతప్రకృతికములు.

ఉ. రామునిచేతన్ - రామునియందున్ -కనెన్ - వినెన్ - మొ

అభ్యాసము.

ప్రాతిపదికమునకుఁ బేరేమి ? వర్ణకమన నెద్ది? క్రియ లెవ్వి? బిందువననేమి ? సరళములెవ్వి ? పరుషములెవ్వి ? ఆంధ్రమున ప్రయోగింపఁగూడని పదములెవ్వి ? అవి ఎట్లు ప్రయోగింపనగును ?

వాఁడు-వానిన్-చెట్లు - తోఁటన్- చనెన్-ఊరున్- అగ్ని- ఇందు ద్రుతప్రకృతికములెవ్వి ? కళ లెవ్వి ?

కళలకు గ్రంథమందుఁ జెప్పిన చొప్పున నీ క్రిందిపదములకుఁ బేళ్ళను వ్రాయుము. లేక-చెప్పుము. చూచితిమి - వచ్చుచున్నారు-కటకట-బళి-మిన్నక - కద-అప్పుడు - చూచెదవు - కూర్చి-పట్టి-ఏమి-ఎ-ఆ-కొంచెము.

---

౨౫. తద్భవము-తత్సమము - దేశ్యము - గ్రామ్యము అని ఆంధ్రభాష నాలుగువిధములు గలది.

సంస్కృత ప్రాకృతంబులవలనఁ బుట్టినది తద్భవము.

సంస్కృత ప్రాకృత భాషాసమము తత్సమము

లోకవ్యవహారసిద్ధము దేశ్యము.

లోకవ్యవహారసిద్ధమై శాస్త్రవిరుద్ధమైనది గ్రామ్యము.

౨౬. తద్భవమనఁగా వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములను శాస్త్రప్రకారము పొంది వ్యవహరింపఁబడునది.

అది సంస్కృతభవము ప్రాకృతభవ మని ద్వివిధము.

ఉ. చందురుఁడు-సంద్రము ఇవి మొ. సంస్కృతభవములు.

ఉ. పవడము-కంచు ఇవి మొ. ప్రాకృతభవములు.

౨౭.తత్సమ మనఁగా ఆంధ్రవిభక్తివల్లనైన వికారముగలది అవి సంస్కృతసమము ప్రాకృతసమమని ద్వివిధము.

ఉ. రాముఁడు-శంభువు ఇవి మొ. సంకృస్కృతసమములు.

ఉ. సిరి-రాణి ఇవి మొ. ప్రాకృతసమములు.

౨౮. దేశ్యము-ఆంధ్రదేశ్యము-అన్యదేశ్యము-అని ద్వివిధము

ఉ. తల్లి-తండ్రి ఇవి మొ. ఆంధ్రదేశ్యములు.

అన్యదేశ్యముఆంధ్రవర్ణయుక్తము-అనాంధ్రవర్ణయుక్తము. అని ద్వివిధము.

ఉ. తాని - మోవి ఇవి మొ. ఆంధ్రవర్ణయుక్తములు.

ఉ. ఠావు - ఠవర ఇవి మొ. అనాంధ్రవర్ణయుక్తములు.

౨౯ - గ్రామ్యము నింద్యగ్రామ్యము - అనింద్యగ్రామ్యము అని ద్వివిధము.

ఉ. వస్తాఁడు-పోతాఁడు-ఇవి మొ. నింద్యగ్రామ్యములు.

ఉ. కటికంఠుఁడు - ప్రాణగోడ్డము ఇవి మొ. అనింద్య గ్రామ్యములు.

30. ఈభాషయందు కవిసమయ సిద్ధంబైనపదము ప్రయోగింపవలయును

అభ్యాసము.

ఈ దిగువ నుదాహరించిన పదములందుతత్సమ తద్భవదేశ్య గ్రామ్యములను వివరింపుము.

పవడము-జగత్తు - ఇంగలము - పాలు-చూచేని- జన్నము-ఖడ్గము-వ్రాస్తాఁడు-తల్లి-గృధ్రము - గద్ద-నిద్దుర - గుడి- కోట-పేట - గాదిలి - సుద్ది- వెన్నుఁడు-జన్నిదము-పన్నిదము-కవాటము - ఠావు - లక్క - పడుగు - భువి - విద్య-సాము-లక్ష్మి.

సంజ్ఞాపరిచ్ఛేదము సంపూర్ణము.

⟶ సంధిపరిచ్ఛేదము. ⟵

౧. అకారమునకు అచ్చుపరంబగునపుడు సంధిబహుళము. ఉ. మేనత్త- మేనయత్త; చింతాకు-చింతయాకు-వాంసయేది-చెలువుఁడయిట రమ్ము. మొ.

౨. మధ్యమపురుషంబునందు ఇకారమునకు అచ్చుపరంబగునపుడు సంధి నిత్యము. ఉ. సేవించితి వచ్యుతుని. మొ.

3. ప్రథమోత్తమపురుషంబులయందు సంధి వైకల్పికము. ఉ. వచ్చి రమరులు-వచ్చిరియమరులు- వచ్చితిమిపుడు-వచ్చితిమి యిపుడు. మొ.

౪. క్త్వార్థక ఇకారమునకు సంధిలేదు. ఉ. వచ్చియిచ్చెను- చేసి యడిగెను. మొ.

౫. అది- అవి-ఇది-ఇవి-ఏది- ఏవి-ఏది-ఏవి అను నీశబ్దముల యందలి ఇకారమునకు అచ్చుపరంబగునపుడు సంధి వైకల్పికము. ఉ. అదేమి-అదియేమి. మొ.

౬. ఏమి మొదలగు శబ్దంబుల ఇకారంబునకు అచ్చుపరం బగునపుడు సంధివైకల్పికము. ఉ. ఏమయ్యె- ఏమియయ్యె-హరి కిచ్చె-హరికినిచ్చె-మఱేమి-మఱియేమి. మొ.

౭. ఉకారమునకు అచ్చుపరంబగునపుడు సంధి నిత్యము. ఉ. రాముఁడతఁడు - సోముఁడితఁడు మొ.

౮. ప్రథమేతర విభక్తులయందుండు ఉకారమునకు సంధి వైకల్పికము. ఉ. నన్నేలె-నన్నునేలె- నాకొకటిచ్చె - నాకొకటి నిచ్చె-నా కనురక్తుఁడు - నాకు ననురక్తుఁడు-నాయం దనురక్తి- నాయందు ననురక్తి. మొ.

౯. నన్ను మున్నుగు ద్వితీయ లోపంబునందు సంధి లేదు. ఉ. నను నేలె - మను నేలె.

౧౦. వర్తమానార్థక చువర్ణక ఉకారమునకు అచ్చుపరం బగునపుడు సంధి వైకల్పికంబు. ఉ. వచ్చుచుండెన్ - వచ్చుచు నుండెన్. మొ.

౧౧. వాక్యవిరామమందు ఉకారమునకు అచ్చుపరంబగు నపుడు సంధి లేకున్నను దోషము లేదు. ఉ. వనగనున్నవాసుమ భయవిహ్వలుఁడుగాఁడు - అరవయునను. మొ.

౧౨. పరిమాణార్థక పదములకు ఏడు పరంబగునపుడు సమస్తప్రాణములకు సంధి నిత్యము. ఉ. ఆరేఁడు - పుట్టెఁడు- తూమెఁడు - గోనెఁడు. మొ.

ఈ ఏఁడు పరంబగునపుడు దోసిలి మొదలగు శబ్దములయం దున్న లివర్ణమునకు లోపము నిత్యముగా నగును. ఉ. దోసెఁడు- గుప్పెఁడు- పట్టెఁడు- పిడికెఁడు. మొ.

౧3. ఆ-ఈ-ఊ-ఏ-ఐ-ఓ-ఔ ఈ యచ్చుల కచ్చులు పరంబు లగునపుడు సంధిరాదు. పరమయిన అచ్చునకు యకారము

వచ్చును. ఇదియె లఘు యకారము. ఉ. మాయావు-మాయిల్లు- మహాయనియె- రేగొండ- మైయొఅపు- రోయీవి- గ్గాయుదయించె. మొ.

అభ్యాసము.

ఈదిగువనుదాహరించిన వాక్యములయందలి సంధులకు నిమిత్తములయిన సూత్రములను వ్రాయుము- లేక- చెప్పుము.

వాఁడు చేయకుండఁడు-నీవు చేసితివని వింటిని - వారు వచ్చిరని చెప్పితిరి- లెస్సయినమాట చెప్పితివి-అదేమి-వారు మేముచూచితిమనిరి-ఇదెవతె - రాజు బ్రాహ్మణులకొక యుపాయనమిచ్చెను- నిన్నడుగుటకంటె నూరకుండుట మేలు - చూచుచుండినవారెవరు - వారియందట్టిగుణములు లేవు - పుటకెఁడు బియ్యము కొనిపోయెను - రాముఁడె యిందుండును - మీ యాపదలు విడిచినవి.

౧౪. ఏనిశబ్దముయొక్క ఇకారమునకులోపము వైకల్పికముగానగును. ఉ. రాము నేఁ గొల్చెద-రాము నేనిఁగొల్చెద. మొ.

౧౫. వర్తమానార్థకచువర్ణకము పరమగునపుడు నువర్ణముయొక్క ఉకారమునకు లోపము వైకల్పికముగ నగును. ఉ. అనుచు-అన్చు - వినుచు - విన్చు-ఆ నకారమునకు నిండుసున్న

వైకల్పికముగా నగును. ఉ. అంచు - వించు. మొ. చనుచు-పూనుచు ఇత్యాదులయందు కలుగదు.

౧౬. సమాసమందు అది - అవి శబ్దముల అకారమునకు లోపము వైకల్పికముగా నగును. ఉ. గొప్పది-గొప్పయది-నీది-నీయది - నీవి - నీయవి. మొ.

౧౭. అప్పుడు - ఇప్పుడు - ఎప్పుడు అను నీశబ్దముల పువర్ణము యొక్క ఉకారమునకు లోపము వైకల్పికముగా నగును. ఉ. అప్పుడు - అప్డు - ఇప్పుడు - ఇప్డు - ఎప్పుడు - ఎప్డు.

౧౮. ఆమ్రేడితమందు మొదటిపదమునకు అచ్చుపరంబగునపుడు అంత్యవర్ణము లోపించును. ఉ. ఓహోహో-ఔరౌర. మొ.

ఆమ్రేడితమనఁగా రెండుమారు లుచ్చరించుమాట.

౧౯. నమః ప్రభృతి శబ్దములకు అనుకరణంబునందు విసర్గము లోపించును. ఉ. రామాయనమ యనియె - త్వమేవగతి యనియె. మొ.

౨౦. నమశ్శబ్దమునకు ఓత్వంబును నగును. ఉ. రామాయ నమో యనియె.

అనుకరణమనఁగా అను ధాతువుతోఁ జేర్చి చెప్పుట.

౨౧ ద్రుతప్రకృతికమునకు సరళవర్ణము పరమగునపుడు ఆద్రుతమునకు లోపసత్వపూర్ణ బిందుశ్లేషములలో నేదై

నను, స్థిరము పరమగునపుడు బిందువు తప్ప కడమ మూటిలో నేదైనను వచ్చును. ఉ. వచ్చె గదాధరుఁడు - వచ్చెను గదాధరుఁడు-వచ్చెంగదాధరుఁడు - వచ్చెన్గదాధరుఁడు; ఇచ్చెధనము-ఇచ్చెనుధనము - ఇచ్చెద్ధనము. మొ.

౨౨. ప్రథమ హ్రాస్వంబుకంటెఁ బరంబుగ నర్థబిందువును-నకారలోపంబును గలుగవు. ఉ. చెంగల్వ-కఱదోయి. మొ.

౨౩. అచ్చు పరంబగునపుడు ద్రుతంబునకు లోపసంశ్లేషంబులు గలుగవు. ఉ. అనవుడు నిట్లు - నావుడు నాతఁడు-చేయుచున్నాఁడు. మొ.

౨౪. సమాసంబులందంతట ద్రుతంబునకు లోపంబుగలుగును. ఉ. ఎల్లపాపములు. మొ.

౨౫. సమాసమందు ద్విత్వసహితములయిన-ను-లువర్ణముల ప్రథమాక్షర లోపము వైకల్పికముగా నగును. ఉ. కన్నుదోయి-కనుదోయి-ముల్లుకంప-ములుకంప. మొ.

అచ్చుపరంబగునపుడీలోపంబులేదు. ఉ. మిన్నేలు - కన్నాకు. మొ.

[illegible] ఒకానొకచోట [illegible]తరస్థలమందును నీలోపంబు గలుగును. ఉ. ఇల్లు[illegible]లు సేరె - కన్నుమూసె-కనుమూసె. మొ.

౨౭. వాక్యంబుల తుదనుండెడి పదంబుల ద్రుతంబునకు లోపము వైకల్పికముగా నగును. ఉ. అలరెనెత్తావి కేళీవనాగ్రసీమ - సాత్యవతేయుఁగొల్చెదర్. మొ.

౨౮. పదంబుల నడుమనుండెడు - న - ల - డ మొదలగు వర్ణంబులకంటెఁ బరంబగు ఉకారమునకు లోపము వైకల్పికముగా నగును ఉ: పునుక - పున్క, కినుక - కిన్క, చిలుక-చిల్క, కడుపు - కడ్పు. మొ.

౨౯. మఱికొన్ని యచ్చులకుఁ బ్రామాణిక ప్రయోగముల వలన లోపంబు వైకల్పికముగాఁ గానఁబడుచున్నది. ఉ. ఉనికి-ఉన్కి, కలికి-కల్కి, బుడిపి-బుడ్పి, ఉంగరము-ఉంగ్రము. మొ.

అభ్యాసము.

ఈ క్రింది వాక్యములలో నుండు ద్రుతలోపాదులకు నిమిత్తములయిన సూత్రములను వ్రాయుఁడు.

వానినే నిన్నెనంపినఁ గార్యమగు[illegible]ప్రాయమనుచు నేఁ జెప్పితి మంచిదన్చు వాఁడు పల్కె-వచ్చునంచు నేఁజూచితి-మామిడికాయలు గొప్పవి - నిమ్మకాయలు చిన్నయవి - వాఁడప్డు చెప్పినమాటలు వినఁడు - పౌర[illegible] యొంతమాట పల్కెను-బ్రహ్మణాయనము యనియె-నమోనా[illegible] [illegible]లు పల్కిరి - వచ్చె నల్లనిదొర - చూచెను [illegible] - నిల్చెం

గౌరవముతోడ - నవ్వెన్నెలివెల్లవాఱె - చెంగలువలు గోసి కన్దోయినద్దుకొనియె - వానియాకృతి యందమయినది - సేవింతు ననంతుని - ములుకంప పైవ్రేసిన వస్త్రము మెల్లన వెలార్చును - కనుఁగవ లెరియంగఁగార్చిచ్చుచూచె - మిన్నేటిజలములు పన్నుగాఁ దెచ్చి - వానిఁగొల్చెదను - నిన్ను నమ్మెదను - కిన్కతోడఁ బొడగనె - ఉంగ్రము చిటికెనవ్రేల నుంచుము.

౩౦ తద్ధర్మార్థక క్రియాజన్యవిశేషణముయొక్క ఉకారమునకు అచ్చు పరంబగునపుడు నకారం బంతాగమంబుగా వచ్చును. ఉ. వచ్చునచ్యుతుఁడు - వచ్చెడునచ్యుతుఁడు. మొ.

౩౧. షష్ఠీసమాసమందు ఉకారాంత పదమునకు అచ్చు పరంబగునపుడు నకారం బంతాగమంబుగావచ్చును. ఉ. రామునాజ్ఞ - మోమునందము.

౩౨. ఋకారాంతపదంబునకు నట్లయగును. ఉ. విధాతృనాజ్ఞ - దాతృనౌదార్యము. మొ.

౩౩. సమాసమందు ఉకారాంత పదములకు పరుషసరళంబులు పరంబులగునపుడు నకారం బంతాగమంబుగా వచ్చును ఉ. గండుంగోయిల - తళుకుంజెక్కులు - మురువుండెక్కులు - సొగసుందలిరులు - అలరుంజొంపములు. మొ.

ఈ నకారాగమము అందు-కూర్చి-పట్టి విభక్తులు పరంబులగునపుడు చేసి పరంబగునపుడును తన వర్ణకంబు పరంబగునపుడును పుంప్వాది వికారంబులకంటెఁ బరంబుగను వచ్చును. ఉ. వనమునందు-వర్షముంగూర్చి జపము-జ్ఞానముంబట్టి మోక్షము-భక్తింజేసి జ్ఞానము-చక్కందనము-సరసంపుంబలుకులు. మొ.

౩౪. సమాసములయందు ఉకారాంత పదంబులకు అజాదులగు సమానాధికరణ శబ్దంబులు పరంబులగునపుడు టకారం బంతాగమంబుగా వచ్చును. ఉ. చిగురుటాకు - కఱకుటమ్ము మొ. చిగురాకనియుం గలదు.

ఈ ఆగమంబు అసమానాధికరణంబులందును గలుగును. ఉ. వేల్పుటావు. మొ.

౩౫. కర్మధారయసమాసంబునందు ఆలుశబ్దము పరంబగునపుడు ఉకారంబును దానిమీఁద రేఫాగమంబును వచ్చును ఉ. ధీరురాలు - గుణవంతురాలు. మొ.

ఉకారంబు దేశ్యంబులం దఱచుగాఁ గలుగదు ఉ. పేదరాలు - బాలింతరాలు; పగతురాలు. మొ. కొన్నియెడల ముందుండిన ఉకారంబుమీఁద రేఫాగమము మాత్రము గానంబడుచున్నది. ఉ. గొడ్డురాలు - వియ్యపురాలు. మొ.

బొమ్మ అను శబ్దమునకు ఇల్లుశబ్దము పరంబగునపుడు రేఫం బంతాగమంబుగా వచ్చును. ఉ. బొమ్మరిల్లు.

౩౬. సమాసమందు చేత-తోడ-వలన విభక్తుల యంత్యవర్ణములను ఇకారాదేశంబు వచ్చును. ఉ. నీచేతిపోటు - వాని

తోఁడి చెలిమి - నావలని నేరము. మొ. ఇదియె అలుక్సమాస మనఁబడును.

౩౭. అందు అను సప్తమీవిభక్తికిని - ఇందునకును అలి యను నాగమంబు వచ్చును. ఉ. బిడ్డయందలి దయ - అందలి హేమసౌధములు - ఇందలి రత్నసానువులు. మొ.

౩౮. అనుకరణంబునందు అహమాదిశబ్దముల మకారము నకు ద్విత్వము వైకల్పికముగా నగును. ఉ. దాసోహమ్మనియె-దాసోహమనియె. మొ.

౩౯. మకారేతర హల్లునకు ద్విత్వము నిత్యముగా నగును. ఉ. పాయాత్తనుచు. మొ.

౪౦. భయాదులు పరంబగునపుడు ప్రథమావిభక్తిమువర్ణ కమునకు నిండుసున్నయు-లోపంబును వైకల్పికముగా నగును. ఉ. భయంపడు - భయపడు - భయముపడు. మొ.

౪౧. కర్మధారయసమాసమందు విభక్త్యేకవచనమున విధిం పఁబడిన-మువర్ణకమునకు పువర్ణకంబును పూర్ణబిందుపూర్వకపు వర్ణకంబును వచ్చును. ఉ. సరసపుఁబలుకు సరసంపుఁబలుకు. మొ.

౪౨. బహువచనంబునందును నగును సరసపుఁబలుకులు - సరసంపుఁబలుకులు మొ. మువర్ణకంబుచేఁ బువర్ణకంబును గ్ర హింపఁబడుచున్నది.

౪౩. ద్రుతప్రకృతికముమీఁది కచటతపలను నిత్యంబుగ గజ డదబ లాదేశములగును. అద్రుతమునకు సున్నయు స్వత్వంబును

వైకల్పికముగా నగును. ఉ. వచ్చెఁ గమలాప్తుఁడు-వచ్చెంగమ లాప్తుఁడు-వచ్చెనుగమలాప్తుఁడు-వచ్చెఁగమలాప్తుఁడు. మొ.

౪౪. ప్రథమమీఁది కచటతపలను గసడదవ లాదేశంబు లగును. ఉ. [illegible]ముఁడు గదుణాఘ[illegible]ము[illegible]-హరి సనుదెంచె- గోపాలుఁడు పక్కలాఁడు-[illegible]ముఁడు దారకనాముఁడు - హరి వోషించె. మొ.

౪౫. తాను-నేను శబ్దములమీఁది కచటతపలకు గసడదవలు రావు. అవి ద్రుతప్రకృతికములు గాన గజడదబలే వచ్చును. ఉ. తాఁజెప్పె-నేఁ జంపితి. మొ.

౪౬. తత్సమవ్యతిరిక్తములైన తెనుఁగు శబ్దములమీఁది తత్సమ శబ్దముల కచటతపలకు గసడదవలు రావు. ఉ. అతఁడు కరుణించె. తండ్రి చంద్రధరుఁడు - ఇతఁడు టంకాయుధుఁడు- వాఁడు తామరసాక్షుఁడు వీఁడు పావనుఁడు. మొ.

౪౭. ద్వంద్వసమాసమందుఁ బరంబుకంటెఁ బరంబులగు కచటతపలను నిత్యముగా గసడదవ లాదేశములగును. ఉ. అరి గోసులు - కాలుసేతులు - టక్కుదెక్కులు-తల్లిదండ్రులు-ఊరు వల్లెలు. మొ.

అభ్యాసము.

క్రింది వాక్యములనుండు ఆగమాదులకు విధాయకము లయిన సూత్రములను జెప్పుము - లేక-వ్రాయుము.

వచ్చునన్నుఁజూచి యిచ్చకమాడెను-రాజునాజ్ఞచే భటులు జగడమాడిరి-విధాతృనాజ్ఞమీఱ నెవనికి శక్యము-విధాతృననుమతిని వాల్మీకి రామాయణంబుఁజేసె-ఉపవనంబునకుం జనియలరుంజొంపములను గండుంగోయిలలను జూచి తళుకుం జెక్కుల తలిరుంబోండ్లుతల్లడిల్లిరి-సుకృతవిశేషంబున సౌందర్యంబును సరసంపుంబల్కులును గల్గును-విరహులు మదనుని కఱకుటమ్ములకు బెగడిరి-సజ్జనులు గుణవంతుఁరాంత్రఁ బొగడుదురు-ధీరురాలు వ్యసనంబులఁ జిక్కదు - వానివలని భయము నాకెన్నండును లేదు-వారికి వారియందలి ప్రేమ యసదృశము. ఈసునఁబొదలెడు రాధకు దాసోహమ్మనుచు నందతనయుఁడు పల్కెఁ-నీవు వానికి భయంపడకుము-వాఁడు వోయెను-నీవు చెప్పినదేమి-తాఁజెప్పినది తనకే తెలియదు-నీవు పావనుండవు-అక్కసెల్లెండ్రసొంపు సెప్ప నలవికాదు.

సూత్రములను జెప్పుచు నీక్రింది తప్పులను దిద్దుము.

దానికి కలిగిన సంపద జెలుపునకుఁ గారణమాయెను- యోగ్యురాలు యెవతె-ధాత్రనుమతినిదక్షుఁడు ప్రజల సృజించెను. విరసము మాటలు పల్కవలదు - అన్నతమ్ము లాడుచున్నారు-

వాఁడు వాండు పుత్త్రులంజూచె-నేను సెప్పినది వానికి యింపుగాదు. బొమ్మయిండ్లు పొలుపుగనున్నవి - పొదయిండ్లు దూఱకుము - కూరకాయలు తెప్పింపుము. పూవమ్ములుమూరునివిఁ.

---

౮౮. ఆంధ్రభాషయందు టి-ంటి-తి మొదలయినవి ఔపవిభక్తికములను పేరుగలవి.ఇవి విభక్తిపరంబగునపుడును సమాసమందును నామముల రు-ఱు-లు-డు-లి-న్ను-యి మొదలగువానికి వచ్చును ఉ. నీరు-నీటిని-నీటివెల్లువ; ఏఱు-ఏటికి-ఏటికాల్వ; విల్లు-వింటికి-వింటికొప్పు ; కూడు-కూటికి-కూటికుండ; అంబలి - అంబటికి - అంబటినీళ్లు; కన్ను - కంటికి - కంటితుద; నేయి - నేతికి - నేతికుండ మొ.

కొన్నియెడల విభక్తి పరంబగునపుడుమాత్రము వచ్చును. ఉ. మిన్ను-మింటికి-మిన్నేఱు ; పుడిసెడు - పుడిసెంటికి - పుడిసెడునీళ్లు. మొ.

కొన్నియెడల సమాసమందుమాత్రము వచ్చును.ఉ పాము పామునకు-పాపతేఁడు; వేము-వేమునకు-వేఁపచెట్టు. మొ.

కొన్ని యెడల సమాస విభక్తుల రెంటను గలుగవు. ఉ. పైరు-పైరునకు-పైరుజొంపము; కల్లు- కల్లునకు - కల్లుకుండ; ఎన్ను-ఎన్నునకు-ఎన్నుగంట. మొ.

అభ్యాసము.

ఔపవిభక్తికములన నెవ్వి? అవి యెప్పుడు వచ్చును? కన్ను శబ్దమునకు ద్వితీయాద్యేక వచనములు చెప్పుము? వింటఁ అను నది యే విభక్తి? నేయి-నూయి-గోయి-రాయి-హాయి-చేయి ఈ పదములు మఱియొక పదముతో సమసించునపుడు ఔప విభక్తికములు వచ్చునట్లు చెప్పుము.

సంధిపరిచ్ఛేదము సంపూర్ణము.

అజంతపరిచ్ఛేదము.

౧. డు-ము-వు-లు-ప్రథమావిభక్తి.
ని-ను-ల-కూర్చి-ద్వితీయావిభక్తి.
చేత-చే-తోడ-తో-తృతీయావిభక్తి.
కై-కొఱకు-చతుర్థీవిభక్తి.
పట్టి-వలన-కంటె-పంచమీవిభక్తి.
కి-కు-యొక్క-లోపల-షష్ఠీవిభక్తి.
అందు-న-సప్తమీవిభక్తి.

౨. ఓయి-సంబోధనార్థకావ్యయము.

ఓయి పదంబునందలి యివర్ణంబునకు మహదామంత్రణంబున వైకల్పికంబుగా - అమహదామంత్రణంబున నిత్యముగా లోపంబు గలుగును. ఓయి రాముఁడ-ఓ రాముఁడ-ఓ చెలి - ఓ మృగమ. మొ.

౩. నీచత్వమిత్రత్వంబు లర్థంబులగునపుడు పుంవాచకంబున రి అనియు-స్త్రీవాచకంబున సి యనియు ఆదేశంబులగును. ఉ. ఓరి దురాత్మ - ఓరి చెలికాఁడ - ఓసి దురాత్మురాల- ఓసి చెలి. మొ. ఓ-ఓయి-ఓరి-ఓసి వీనిఁ బదాదియందుఁ బ్రయోగించునది.

సంబోధనంబున రో అను నవ్యయము స్త్రీవాచకంబులకుఁ బరంబుగ వచ్చును. ఉ. అక్కరో. చెలియరో. మొ.

౪. స్త్రీలు తిర్యగ్జంతువులు అచేతనములు అమహత్తులు - ఇతరములు మహత్తులు.

అమహచ్ఛబ్ద విశేషణములు అమహత్తులు - మహచ్ఛబ్ద విశేషణములు మహత్తులు.

౫. విభక్తి పరంబగునపుడు మహచ్ఛబ్దసంబంధియగుఅంత్య అకారంబునకు ఉకారంబాదేశంబగును. ఉ. రామ-రాము. మొ.

౬. పుంలింగమందు ఇకారాంత వ్యతిరిక్త మహచ్ఛబ్ద సుప్రత్యయంబునకు బిందు పూర్వక డువర్ణకంబు వచ్చును. ఉ. రాముఁడు-రాముండు. మొ.

౭. కొన్ని అమహచ్ఛబ్దంబులకు మహద్వివక్షయందు అట్టి డువర్ణకంబు వచ్చును. ఉ. సముద్రుఁడు-మేఘుఁడు. మొ.

౮. సంబోధన ప్రథమైకవచనంబునకు అంతమందు అదాగమంబును బహువచనంబునకు ఆరదాగమంబును వచ్చును. తకార ముచ్చారణార్థము. ఉ. ఓ రాముఁడ-ఓరాములార. మొ.

౯. వీనికి దీర్ఘంబు వైకల్పికంబుగ నగును. ఉ. ఓ రాముఁడా-ఓరాములారా. మొ.

౧౦. కొందఱు సంబోధనంబున డువర్ణకము లేదందురు. ఉ. ఓ రామ-ఓ రామా. మొ.

౧౧. లాంతవ్యతిరిక్త ప్రాతిపదికంబులకంటెఁ బరంబైన ప్రథమా బహువచన ద్వితీయా బహువచనములకుఁ గ్రమంబుగ లులవర్ణంబు లాదేశములగును. ఉ. రాములు-రాములన్; వనములు-వనములన్. మొ.

౧౨. దీర్ఘపూర్వక లకారోపధ కాదంత సంస్కృత సమ మహచ్ఛబ్దములమీఁది లులలకు రురలాదేశంబులగును. ఉ. బాలురు - బాలురన్. మొ.

౧౩. పగతుఁడు మొదలగు వికృతి శబ్దంబుల లులలకును రుర లాదేశంబులగును. ఉ. పగతురు - పగతురన్ - నెయ్యురు- నెయ్యురన్ - అల్లురు - అల్లురన్ - బలియురు - బలయురన్ - ఓ పగతురార. మొ.

౧౪. మహదమహచ్ఛబ్దంబుల ద్వితీయైకవచనములకుఁ గ్రమంబుగ నినువర్ణకంబులు వైకల్పికంబుగనగును. ఉ. రామునిన్ - రామున్; వనమును - వనమున్. మొ.

౧౫. కర్మ ప్రవచనీయార్థమందు కూర్చి వర్ణకంబగును. ఉ. వర్షముంగూర్చి జపము. మొ.

౧౬. తృతీయావిభక్తి పరంబగునపుడు మహచ్ఛబ్దంబులకు ఏకవచనంబున వైకల్పికంబుగ ని అను ఆగమంబును, మహద మహచ్ఛబ్దంబులకు బహువచనంబున నిత్యంబుగ ల అను ఆగమంబును వచ్చును.

౧౭. తృతీయా విభక్తికి చేత - చే వర్ణకంబు లాదేశంబు లగును. ఉ. రామునిచేతన్ - రాముచేతన్ - రాములచేత - రాములచేన్ - వనముచేతన్ - వనములచేతన్. మొ.

౧౮. సహార్థమందు తృతీయావిభక్తికి తోడ తో వర్ణకంబు లాదేశంబులగును. ఉ. రామునితోడ వచ్చెసీత - రామునితో వచ్చెసీత. మొ.

౧౯. చతుర్థీ విభక్తికి కై - కొఱకు వర్ణకంబు లాదేశము లగును. ఉ. రామునికొఱకున్ - రాములకొఱకున్ - రామునికై - రాముకై - వనమునకై - వనములకై. మొ.

౨౦. పంచమీ విభక్తికి వలన వర్ణకం బాదేశములగును. ఉ. రామునివలనన్ - రాముపలనన్ - రాములవలనన్; మునవ వలనన్. మొ.

౨౧. గుణము కారణమగుచుండఁగా పంచమీ విభక్తికి పట్టి అనునదియగును. ఉ. జ్ఞానముంబట్టి మోక్షము. మొ.

౨౨. అన్య దూర సమీపాద్యర్థకములు పరంబులగునపుడు పంచమీవిభక్తికి కంటె వర్ణకం బాదేశంబగును. ఉ. వానికంటె నన్యుండు - దానికంటె దూరము - దీనికంటె సమీపము - రామునికంటె నితరుఁడు. మొ.

౨౩. ఉకార ఋకారాంత శబ్దంబులకంటెఁ బరంబయిన షష్ఠ్యేకవచనంబునకు కువర్ణకం బాదేశం బగునపుడు నకారంబు పూర్వాగమంబుగా వచ్చును.

౨౪. ఇకారాంతవ్యతిరిక్తశబ్దంబుల షష్ఠీవిభక్తికి కువర్ణకం బాదేశంబగును. ఉ. రామునకున్ - రాములకున్ - గురువునకున్ - విధాతృనకున్ - అంబకున్ - రమకున్. మొ

౨౫. ఇకారాంతశబ్దంబులకును - ఏకాక్షర ఈకారాంత శబ్దంబులకును కివర్ణకం బాదేశంబగును. ఉ. హరికిన్ - మతికిన్ - గౌరికిన్ - శ్రీకిన్ - స్త్రీకిన్. మొ.

౨౬. నీ - మీ అను సర్వనామశబ్దంబులకు కివర్ణకంబు రాదు. ఉ. నీకున్ - మీకున్.

౨౭. నిర్ధారణార్థమందు విధింపఁబడిన షష్ఠీవిభక్తికి లోపల లో వర్ణకంబు లాదేశంబులగును. ఉ. దేవతలలోపల గౌరి యధికురాలు - దేవతలలో రాముఁ డధికుఁడు. మొ.

సౌధంబులోపల నిత్యాదులయందు లోపలననునది అంతర పర్యాయంబగు దేశ్యశబ్దముగాన నది సమానంబని యెఱుంగవలయు.

౨౮. శేషార్థమందు విధింపఁబడిన షష్ఠీవిభక్తికి యొక్క వర్ణకం బాదేశంబగును. ఉ. రామునియొక్క గుణములు - రాజుయొక్క పురుషుఁడు. మొ.

౨౯. నిమిత్తార్థంబులం గలిగిన సప్తమీవిభక్తి ప్రథమాసమముగా నుండును. ఉ. చర్మము నిమిత్తము పులిని జంపెను. మొ.

౩౦. సప్తమీవిభక్తికి అందు వర్ణకంబాదేశం బగును. ఉ. రామునియందుఀ - రామునందుఀ - రాములయందుఀ - వనమునందుఀ. మొ.

౩౧. సమీపవర్తియగు ఇదం శబ్దార్థమునకు అధికరణత్వము వివక్షించునపుడు ప్రకృతి ప్రత్యయ సముదాయంబునకు ఇందువర్ణకం బాదేశంబగును. ఉ. ఇందు భుజియించె - ఇందు శయనించె. మొ.

౩౨. ఉకారాంతంబులగు కొన్ని అమహచ్ఛబ్దంబులకు సప్తమ్యేకవచనంబున న అను వర్ణకంబు వచ్చును. వనమునఀ - ధనమునఀ - ధనువునఀ. మొ

అభ్యాసము.

సంబోధనార్థకములయిన యవ్యయము లెవ్వి? అమహత్తు లెవ్వి? మహత్తు లెవ్వి? సముద్రుఁడు-మేఘుఁడు-ఉరగులు - ఇవి మహత్తులా? అమహత్తులా? మహత్తులకుఁ బ్రథమైకవచనంబున వచ్చునట్టి వర్ణకమెద్ది? అమహద్ద్వితీయైకవచనవర్ణక మెద్ది? అది నిత్యమా? వికల్పమా? నిత్యమన నేమి? వికల్పమననేమి? బహువచనసూచకములగు వర్ణకము లెవ్వి? తృతీయైకవచనమున వచ్చునట్టి యాగమమెద్ది? బహువచనమునకు వచ్చునట్టి యాగమమెద్ది? ఉదాహరణములు కొన్ని చెప్పుము. తోడ-కంటె - పట్టి - లోపల వర్ణంబు లేయేయర్థంబుల వచ్చును?

ఉకార ఋకారాంతములకు నకారాగమం బెపుడు వచ్చును? శ్రీకు - గౌరికు అని చెప్పవచ్చునా-కూడదా! చెప్పవలసినవిధి యేమి? కూడని విధమేమి? నీకి అని యేసూత్రముచే కివర్ణకము వచ్చును? అట్లు చెప్పుట సాధువా? అసాధువా?

---

౩౩. స్త్రీలింగములుగాని అకారాంతములైన అమహచ్ఛబ్దంబుల ప్రథమైకవచనమునకు మువర్ణకం బాదేశంబగును. ఉ. వనము - ధనము - పర్వతము. మొ.

౩౪. ఆ మువర్ణకంబునకు ద్విత్వంబైనను పూర్ణబిందుపూర్వక బువర్ణకంబైనను వచ్చును. ఉ. వనమ్ము - వనంబు. మొ.

౩౫ మువర్ణకాంతములైనశబ్దములకు ప్రథమాబహువచనము మొదలగు విభక్తులు పరంబులగునపుడు మువర్ణం బాగమంబుగా వచ్చును. మువర్ణకమునకు విధించిన ద్విత్వాదులు దీనికిని వచ్చును. ఉ. వనములు-వనమ్ములు-వనంబులు-వనముఀ-వనమ్ముఀ - వనంబుఀ-వనములఀ-వనమ్ములఀ-వనంబులఀ. మొ.

౩౬. కొన్నియెడల అమహచ్ఛబ్దంబుల ఆగమ మువర్ణంబునకు బహువచనంబు పరంబగునపుడు లోపంబును పూర్వమందున్న అకారంబునకు దీర్ఘంబును వచ్చును. ఉ. జొంపాల కూటాలు. మొ.

౩౭. ఇకారాంతశబ్దంబుల సుప్రత్యయంబునకు లోపంబు వచ్చును. ఉ. హరి-వారి-మతి. మొ.

౩౮. వీనికి బహువచనంబు పరంబగునపుడు ఉకారంబు అంతాదేశంబుగానగును. ఉ. హారులు-వారులు-మతులు. మొ.

౩౯. ఇకారము ఉపాంత్యముగా అంత్యముగాఁగలిగిన శబ్దములకు బహువచనంబు పరంబగునపుడు ఉపాంత్యమునకు ఉకారాదేశంబు వచ్చును. ఉ. బలిమి - బలుములు - కలిమి-కలుములు. మొ.

దోసిలి మొదలగుశబ్దంబుల ఉపాంత్య ఇకారమునకును మొదటి ఇకారమునకును గలుగదు. ఉ. దోసిళ్లు కొంచిళ్లు సిళ్లు. మొ.

౪౦. ఇకారాంతమహచ్ఛబ్దంబులకుఁ దృతీయా విభక్తి పరంబగునపుడు న్యాగమంబు లేదు. ఉ. హరిచేతన్-హరికొఱకున్. మొ.

౪౧. ఇకారాంతశబ్దముల సంబోధనప్రథమైకవచనమునకు ఆదాగమంబు లేదు-దీర్ఘంబు వైకల్పికంబు గానగును. ఉ. ఓహరి-ఓహరీ-ననుం గృపఁజూడు భారతీ. మొ.

౪౨. ఈకారాంతశబ్దములకు హ్రస్వంబుగలుగఁగా ఇకారాంతంబులకుంబోలెఁ గార్యంబు నెఱుంగవలయు. ఉ. గ్రామణి-గ్రామణులు-నది-నదులు-గౌరి-గౌరులు. మొ.

౪౩. ఉకారాంతశబ్దములకు మూఁడులింగములయందును ప్రథమైకవచనమునకు వువర్ణకం బాదేశంబగును. ఉ. గురువు-ధేనువు-వస్తువు. మొ.

౪౪. ప్రథమాబహువచనము మొదలగు విభక్తులయందును ఆయాగమంబు గానవచ్చును. ఉ. గురువులు - గురువున్ - గురువులన్ - వస్తువుచేతన్-వస్తువులచేతన్-ధేనువులతోడన్. మొ.

౪౫. ఉకారాంత మహచ్ఛబ్దంబులకు వైకల్పికముగా డువర్ణకం బాదేశంబగును. ఉ. గురుఁడు-గురువు. మొ.

౪౬. మను వట్వాదిశబ్దంబులకు డువర్ణక నివర్ణకంబులు లేవు ఉ. మనువు-మనువున్-వటువున్. మొ.

౪౭. ఉకారాంతశబ్దములకు సంబోధన ప్రథమైకవచనమునందు డువర్ణక వువర్ణక అదాగమంబులు లేవనియును ప్లుతము వచ్చుననియును కొందఱు చెప్పుదురు. ఉ. ఓగురూ-ఓశంభూ. మొ. జరత్కారూ మునిశ్రేష్ఠ యను భారతప్రయోగమువలనఁ బ్రాతిపదికాంత ఉకారమునకే ప్లుతంబు - లోపవిధి బలీయము గనుక సు లోపంబు.

౪౮. ఓకారాంతంబయిన గోశబ్దంబునకు 'గోవు' అని రూపంబు.

౪౯. నామంబుల తుదనుండుదీర్ఘంబునకు హ్రస్వంబు గలుగును. ఉ. అంబ-గౌరి-వధువు. మొ.

౫౦. దేశ్యపదంబుల దీర్ఘంబులకు హ్రస్వంబు గలుగదు. ఉ. నవలా - నేజా - లకోరీ. మొ. కొన్నియెడల లకోరీ శబ్దంబునకు హ్రస్వంబు గానఁబడియెడి. ఉ. లకోరీ-లకోరులు.

౫౧. ఏకాక్షరసంస్కృతశబ్దంబుల దీర్ఘంబునకు హ్రస్వంబు గలుగదు. ఉ. శ్రీ-హ్రీ-జ్యా-మా. మొ.

౫౨. దీర్ఘసమాసములయందు వైకల్పికంబుగ ఈకారంబునకు హ్రస్వంబు గలుగును. ఉ. నదిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్.

౫౩. వృథాయను అవ్యయంబు దీర్ఘంబునకు హ్రస్వంబు వైకల్పికంబు. ఉ. వృథచేసితివి-వృథా శపియింతురే.

౫౪. ఋకారాంతములు అవిధాత్రాదులు-విధాత్రాదులు అని రెండు విధములు గలవి.

౫౫. అవిధాత్రాదుల అంత్యాచ్చునకు అకారం బాదేశంబుగా వచ్చును. ఉ. పిత-మాత-స్వస. మొ.

౫౬. విధాత్రాదిగణంబునకు వైకల్పికముగా డువర్ణకం బాదేశంబగును. ఉ. విధాత-విధాతృఁడు-సవిత-సవితృఁడు - నేత-నేతృఁడు. మొ. ఈ రెండును క్రమముగా రమాశబ్దముతోడను ఈశశబ్దముతోడను దుల్యంబులు.

౫౭. కొన్నియెడల అమహచ్ఛబ్దంబులకును ఏకాదిగణంబునకును బిందుపూర్వక డువర్ణకం బాదేశంబగును. ఆదేశంబగునపుడు ఉకారంబు గలుగదు. ఉ. కత్తెఁడు - కైరఁడు - పులియఁడు-వనమొక్కఁడు. ఇత్యాదు లమహత్తులు. ఒక్కఁడు-అతఁడు-ఇతఁడు-ఎవ్వఁడు - మనుమఁడు - గండఁడు -మిండఁడు.

ఇత్యాదు లేకాదులు. ఆ యేకాదిగణములలో నొక్కఁడను దానికి నొక్కఁడనియును రూపంబు గలదు.

౫౮. అసమాసమందు సురశబ్దంబునకు స్త్రీత్వబహుత్వంబులగును. ఉ. సురలు. సమాసమందు భూసురుఁడు.

౫౯. అసురశబ్దము వైకల్పికముగా స్త్రీతుల్యంబు. ఉ. అసుర-అసురుఁడు.

౬౦. కుశాదిశబ్దంబుల మువర్ణకంబునకు లోపంబు నిత్యంబు. ఉ. కుశ-దర్భ. మొ.

౬౧. దూతాదులకు స్త్రీత్వంబు బహుళంబు. ఉ. దూత - దూతుఁడు- యోధ- యోధుఁడు-శుంఠ-శుంఠుఁడు.

౬౨. చరిత భ్రమ-హంస - అభిలాష - తరంగ ఇత్యాదులకు మువర్ణకంబు వైకల్పికంబు. చరిత-చరితము. మొ.

౬౩. మీసము-చుట్టము వీనికి బహువచనంబు పరంబగునపుడు మువర్ణలోపంబు వైకల్పికంబు. ఉ. మీసలు - మీసములు-చుట్టలు-చుట్టములు.

౬౪. రైశబ్దమునకు 'రో' యనియు-నౌశబ్దమునకు 'నావ' అనియు రూపంబులు. ఉ. రోయీవి-రోపఁతి-నావఁ జూచెన్-నావ నడచెన్.

౬౫. గ్లౌశబ్దము స్త్రీసమము. ఉ. గ్లౌయుదయించెన్. కంధరాశబ్దము నపుంసకసమము. ఉ. కంధరము.

౧౬. భూ శబ్దమునకు భువి - దివ్ శబ్దమునకు దివి అని రూపంబులు. ఉ. భువి దివి నీవలనఁబొడమెఁ బురుషవతంసా.

౧౭. ఐకారమునకు అయి యనియు - ఔకారమునకు అవు అనియు ఆదేశంబులు వైకల్పికముగా నగును. ఉ. చెలువై చెలువయి-ఔర-అవుర. మొ.

౧౮. ద్వంద్వసమాసమందుఁ బూర్వపదమందున్న ఋకారంబునకు [illegible]దేశంబు వైకల్పికంబు. ఉ. మాతృపితృబుద్ధి సంభోధిపుత్రిఁగొలుతు-మాతాపితృబుద్ధి సీతమదిలోఁదలతున్

౧౯. ఆంధ్రమం దొకానొకచోట గకారంబునకు వకారం బాదేశంబగును. ఉ. ప్రోగు - ప్రోవు - ఊగి - ఊవి - తోగ తోవ. మొ.

రేఁగు - బాఁగు - వాఁగు ఇత్యాదులయందుఁ గలుగదు.

౨౦. కొన్నియెడల నువర్ణాంత శబ్దములకు ఏకవచనంబునందు వికల్పముగాను బహువచనంబునందు నిత్యముగాను నువర్ణంబునకు బిందుపూర్వక కువర్ణం బాదేశం బగును. ఉ. కొలను-కొలఁకు-కొలఁకులు - వలను-వలఁకు - వలఁకులు-కెలను-కెలఁకు-కెలఁకులు-ప్రాను-ప్రాఁకు-ప్రాఁకులు. మొ.

౨౧. మఱి కొన్ని నువర్ణాంత శబ్దములకు అట్లు అర్ధబిందుపూర్వక గువర్ణకం బాదేశంబగును. ఉ. రేను-రేఁగు-రేఁగులు-గోను-గోఁగు-గోఁగులు. మొ.

౨౨. కొన్నియెడల బహువచనంబు పరంబగునపుడు నువర్ణమునకు లోపంబువచ్చును. ఉ. చేను-చేలు - మీను - మీలు- పేను-పేలు.

మేను-కౌను-పీను ఇత్యాదులయందు రాదు.

౨౩. ద్విత్వముతోఁ గూడిన లువర్ణంబునకు లులలు పరము లగునపుడు వైకల్పికముగా పూర్ణబిందు పూర్వక డువర్ణంబాదేశంబగును. ఉ. విల్లు -విండులు-ముల్లు- ముండులు - విల్లులన్ - విండులన్. మొ.

౨౪. ఆ డువర్ణ సంబంధియైన ఉకారమునకు లోపంబు వైకల్పికముగానగును ఉ. విండ్లు-విండ్లన్-ముండ్లు-ముండ్లన్. మొ.

౨౫. ఆలు మొదలగు శబ్దంబుల లువర్ణంబునకు లులలు పరంబులగునపుడుపూర్ణబిందు పూర్వకడువర్ణంబును-దాని ఉకారంబునకు లోపంబును-ఈ లులలకు రురలును ఆదేశంబులగును. ఉ. ఆలు-ఆండ్రు-ఆండ్రన్ - జవరాలు-జవరాండ్రు-జవరాండ్రన్-కోడలు-కోడండ్రు-కోడండ్రన్. మొ.

౨౬. ఏఱు-గోరు ఇత్యాది శబ్దములయందున్న ఉకారమునకు లోపంబు రాఁగా అలఘు లకారం బాదేశంబగును. ఉ. ఏళ్లు-గోళ్లు. మొ.

౨౭. డలట వీని ఉకారఇకారములకు లులలు పరంబు లగునపుడు లోపము వైకల్పికము. ఉ. త్రాడు- త్రాళ్లు-త్రాడులు-

తడి-తళ్లు-తడులు-చాలు-చాళ్లు - చాలులు-అంబలి - అంబళ్లు-అంబలులు-చెట్లు-చెట్టు-చెట్టులు-జెట్టి-జెట్లు-జెట్టులు. మొ.

౭౮. ద్విత్వముతోఁగూడిన ళవర్ణముయొక్క ద్విత్వమునకును ఉకారమునకును లోపంబు వైకల్పికంబు. అంబళ్లాఁచి పందిళ్వేసి మొ.

౭౯. ఔపవిభక్తిక యోగ్యమైన లివర్ణమునకు లులవర్ణకంబులు పరంబులగునపుడు ఇకారమునకు లోపంబును-పూర్ణబిందుపూర్వక డువర్ణంబును బహుళముగా వచ్చును. ఉ. రోఁకలి-రోఁకండ్లు - అటకలి - అటకండ్లు - గొడ్డలి - గొడ్డండ్లు. మొ.

౮౦ నామంబులకడపట మున్ను సంయుక్తంబయి ముగిసినదయినను లువర్ణకంబు మరలఁ గానంబడుచున్నది. ఉ. మొసళ్లులు-నెమళ్లులు-ముండ్లులు. మొ.

౮౧. ఉకారాంతములగు కొన్నిశబ్దంబులకు న అను సప్తమీవిభక్తిపరంబగునపుడు నామాంతమందున్న ఉకారంబునకు విభక్త్యాదియందున్న నకారంబునకు లోపంబగు. ఉ. చోటునన్ - చోటన్ - ఇట్లు మీఁదన్ - క్రిందన్. మొ.

కొంగున-వీఁపున - వైపున ఇత్యాదులయందుఁ గలుగదు.

౮౨. ఔపవిభక్తికాంతంబులగు నామంబులకు సప్తమ్యర్థతృతీయార్థములయందు అత్వంబు వచ్చును. ఉ. పంటన్ మింటన్ - చేతన్ - వాతన్ మొ.

౮౩. ఉకారాంతవ్యతిరిక్తంబులును సంస్కృతప్రాకృతసమంబులునగు స్త్రీలింగశబ్దంబులకును - స్త్రీసమంబులయిన సమస్త దేశ్యశబ్దంబులకును సులోపంబు గలుగును. ఉ. అంబ-రమ-గౌరి-వాణి-జెడ-మేర-రాణి - సిరి-జాడ - మేక-తావి-మోవి-ఊరు-తేరు-మోపు-దాపు. మొ.

౮౪. ఇయ అంతమందుఁగల శబ్దంబులయొక్క ఇయ అను దానికి ఎకారాదేశంబును-ఇకారమునకు లోపంబును వైకల్పికముగానగును. ఉ. విడియము-విడెము-విడ్యము- ముత్తియము-ముత్తెము-ముత్యము. కన్నియ-కన్నె-కన్య. మొ.

౮౫. దేశ్యశబ్దములన్నియుఁ దఱచుగా స్త్రీలింగసమంబులును నపుంసకలింగసమంబులునుగా నుండును. ఉ అన్న-చిన్న-బియ్యము-నెయ్యము. మొ. తఱచుగ ననుటచే అల్లుఁడు. మొ.

౮౬. స్త్రీసమంబులగు దేశ్యశబ్దంబులు తత్సమస్త్రీలింగసమములుగా నుండును. ఉ. జాడ - మేక - తావి - మోవి-మోపు-దాపు. మొ. నపుంసక సమములగు దేశ్యశబ్దంబులు నపుంసక తత్సమ శబ్దంబులవలె మువర్ణాంతములుగా నుండును. ఉ. జొంపము-అంపము-పల్లము- బెల్లము. మొ.

౮౭. తత్సమశబ్దంబులు తఱచుగా ప్రకృతితోడ సమానమయిన లింగము గలవిగానుండును. ఉ. రాముఁడు-సీత - రఘుకులము-జముఁడు-జడ-కారము. మొ.

౮౮. వర్ణనిర్దేశమందును ప్రత్యయమందును వర్ణమునకు దీర్ఘంబువచ్చును. ఉ. కాకు-మూకు-నూవచ్చును-మూవచ్చును.

౮౯. వడ్లు-సిల్లు. ఇత్యాదులు నిత్యబహువచనాంతములు. వెండి-బంగారు ఇత్యాదులు నిత్యైకవచనాంతములు.

౯౦. అదంతగుణవాచకంబులకంటెఁ బరంబుగ నివర్ణకంబు బహుళంబుగానగును. ఉ. నల్లని కలువ నల్లగలువ. తెల్లని తమ్మి-తెల్లదమ్మి. బహుళమన్నందువలన చక్కనివాఁడు. ఇత్యాదులందు నివర్ణంబు నిత్యంబు. అదంత మన్నందున వెలిదమ్మి. ఇత్యాదులయందు నివర్ణంబు లేదు.

౯౧. నిందయందు శబ్దాదినుండి వర్ణంబునకు గివర్ణం బాదేశంబగును. హరి-గిరి-పని-గిని. మొ. దీర్ఘంబునకు దీర్ఘంబగు.ఉ. రాముడు-గీముఁడు. మొ.

శాస్త్రనియమంబు లేక ప్రయోగశరణంబులై గ్రంథంబుల ననేక శబ్దంబులు గానంబడుచున్నవి. ఉ. నిగనిగలు - నిగన్నిగలు - నిగనిగమనెను- తళతళమనెను - జుంజుమ్మనెను - వికవిక నవ్వెను - హూహూయని యగ్నిమూఁదెను-గునగున నడచెను- నట్టనడుమ-కొట్టకొన-చిట్టచివర - పట్టపగలు-ఎట్టయెదురు-మిట్టమిట్టు-క్రొన్నన - కొల్రింజివురు - నెన్నడుము-నెత్తావి. చెంగలువ-చెంగావి - పొందామర - ప్రాఁజదువులు - వేవేలు - వేనవేలు-రాయంచ-ఇందసుక-పేరురము - మోనల నోనాడెను - మటాకచానేసెను - దీలుపడె - నేతురు - పోషింతె-మంతె-వలిమిరి-చలిమిరి-కల్లరి-జూదరి-కన్నెఱికము-రెడ్డఱికము. మొ.

౯౨. నెగసె - పొనరె - పొందె. ఇత్యాదులయం దాది హల్లునకు లోపంబు వైకల్పికంబు ఉ. ఎగసె-ఒనరె-ఒందె.

అభ్యాసము

దీర్ఘాంతములగు సంస్కృతశబ్దంబులకుఁ దెనుఁగున నెట్లు ప్రయోగము? ఉదాహరణము లెవ్వి? ఋకారాంతము లెట్లు ప్రయోగింపనగును? ఉకారాంతములకు వచ్చునట్టి వర్ణకము లెవ్వి? మనుఁడని ప్రయోగింపవచ్చునా? వృద్ధు - చార్వాకు - మూర్ఖు ఇవి సాధువులా? వేఱు రూపములున్నఁ జెప్పుము. దర్భము-కుశము-అని చెప్పవచ్చునా? చేనులు-గోనులు- రేనులు-ఇవి సరియైన రూపములా? కానియెడల దిద్దుము. సూత్రము చెప్పుము. వనశబ్దమునకుఁ దృతీయావిభక్తి చెప్పుము. ములికి-బుడిపి-కలికి-వీనికి బహువచనరూపము లెవ్వి? దోసిలి - అటకలి-గొడ్డలి-వీనికి బహువచనములు చెప్పుము.

తప్పులు దిద్దుము.

హరినిచేతన్-పటునిన్-వటుఁడు - రమాయొక్క-రాములో పలన్-రాముయందు - గౌలు మందనుండి వచ్చినవి-దోసిలిలు-కుశము-పితృడు - మాతృ - అయిశ్వర్యము - హరిలకొఱకున్-రామునన్-వడ్డులు.

అజంతపరిచ్ఛేదము సంపూర్ణము.

---

*

హలంతపరిచ్ఛేదము.

౧. హలంతశబ్దములు. అగుణవద్గణములు- గుణవద్గణములు అని రెండువిధములు గలవి.

౨. అగుణవద్గణములు సంస్కృతప్రథమైకవచనతుల్యములు. ఉ. కకుప్-దిక్-దృక్. మొ.

౩. గుణవద్గణములు సంస్కృతద్వితీయైక వచనతుల్యములు. ఉ. గుణవంతమ్-సుహృదమ్-వేదవిదమ్. మొ.

౪. హ్రస్వంబుకంటెఁ బరంబులయిన అగుణవద్గణంబుల కడ హల్లులకెల్ల ద్విత్వోత్వంబులు వచ్చును. - సుప్రత్యయము లోపించును. ఉ. కకుప్పు-దిక్కు-దృక్కు. మొ. దీర్ఘంబుకంటెఁ బరంబులయిన హల్లులకు ద్విత్వంబు వైకల్పికంబు - ఉత్వంబు-నిత్యంబు. ఉ. వాకు-వాక్కు. మొ.

౫. గుణవద్గణంబులయొక్క అంత్యహల్లునకు లోపంబు గలుగును.

౬. వానికి మహత్తులకు డువర్ణకంబును అమహత్తులకు మువర్ణకంబును నునుపటివలెనగును. ఉ. గుణవంతుఁడు-సుహృదుఁడు-అనడ్వాహము - శ్వానము. మొ. మఱికొన్ని హలంత శబ్దముల యంత్యహల్లునకు వికల్పకముగా లోపంబు గలుగును. ఉ. జగము-జగత్తు.

౭. ఆత్మన్ శబ్దమునకు ఆత్మ-ఆత్ముఁడు-ఆత్మము అని మూఁడు రూపంబులు.

౮. ఇమనిచ్ ప్రత్యయాంతములకు గరిమ-గరిమము అని యిట్లు రెండు రూపంబులు.

౯. రాజన్ శబ్దమునకు రాజు అనిరూపము.

౧౦. పథిన్, ఋభుక్షిన్ శబ్దములకు పథము ఋభుక్షుఁడు అని రూపంబులు.

౧౧. సుశర్మాదులకు రూపద్వయంబు. ఉ. సుశర్మ-సుశర్ముఁడు-నిగమశర్మ-నిగమశర్ముఁడు మొ.

౧౨. హనుమచ్ఛబ్దమునకు హనుమంతుఁడు-హనుమానుఁడనియు-భగవచ్ఛబ్దమునకు భగవంతుఁడు - భగవానుఁడనియు రూపంబులు.

౧౩. సకారాంతశబ్దములందుఁ గొన్నిటికి అంత్య సకార లోపంబు గలుగును. ఉ. తేజము - తేజస్సు-వక్షము- వక్షస్సు. మొ. కొన్నిటికి గలుగదు. ఉ. పయస్సు-వయస్సు. మొ.

౧౪. నకారాంత శబ్దములందుఁ గొన్నిటికి ద్విత్వలోపంబునగును. ఉ. మనము - మనస్సు - మనసు - శిరము - శిరస్సు- శిరసు. మొ.

౧౫. సంపచ్ఛబ్దమునకు సంపద - సంపత్తు-ఆపచ్ఛబ్దమునకు ఆపద-ఆపత్తు అనిరూపములు.

౧౬. విశేషణంబులకు విశేష్యంబులకుంబోలె లింగప్రయుక్తరూపంబు లగు. ఉ. నమస్సునిరాజుఁడు రాముఁడు నమస్సునిరాజసీత-బహురాజము దేశము.

౧౭. తదాద్యర్థకములైన - ఆ - ఈ-ఏ-లకు మహదర్థంబున ప్రథమైకవచనంబున వాఁడు-వీఁడు - ఎవఁడు అనియును; బహువచనంబున వారు - వారలు - వాండ్రు-వీరు -.వీరలు - వీండ్రు-ఎవరు-ఎవ్వరు - ఎవండ్రు-ఎవ్వండ్రు అనియును; ద్వితీయైకవచనంబున వానిన్ - వీనిన్-ఎవనిన్ అనియును; బహువచనంబున వారిన్-వీరిన్-ఎవరిన్ అనియును; మహత్యర్థంబునఁ బ్రథమైకవచనంబున ఆమె-ఈమె - ఏమె అనియును; అమహదర్థంబునఁ బ్రథమైకవచనబహువచనంబుల అది - అవి - ఇది - ఇవి-ఎది-ఎవి అనియు రూపంబు లెఱుంగునది

౧౮. అస్మచ్ఛబ్దదేశ్యము నా. దీని ప్రథమైకవచనములు నేను-ఏను. బహువచనములు మేము-ఏము. ద్వితీయైకవచనములు నన్నున్-ననున్. బహువచనములు మమ్మున్-మమున్. నాచేతన్-మాచేతన్ ఇత్యాదు లూహ్యంబులు.

౧౯. యుష్మచ్ఛబ్దదేశ్యము నీ. దీని ప్రథమైకవచనములు నీవు-ఈవు. బహువచనములు మీరు - ఈరు. ద్వితీయైకవచనములు నిన్నున్-నినున్. బహువచనములు మిమ్మున్-మిమున్-నీచేన్-మీచేతన్. ఇత్యాదు లూహ్యంబులు.

౨౦. ఆత్మన్ శబ్దదేశ్యము తా. దీని ప్రథమైకవచనము తాను. బహువచనములు తారు-తాము-తమరు ద్వితీయైకవచనములు తన్నున్ - తనున్. బహువచనములు తమ్మున్ - తమున్-తనచేతన్ - తమచేతన్ ఇత్యాదు లూహ్యంబులు.

౨౧. ఉభయార్థకము మన. దీని ప్రథమాబహువచనము మనము. ద్వితీయాబహువచనము మనలన్-మనచేతన్- మనకొఱకున్ ఇత్యాదు లూహ్యంబులు.

౨౨. ఇదమ్-అదన్-ఏతత్ - ఈశబ్దంబుల దేశ్యంబు ఈ. యచ్ఛబ్ద దేశ్యము ఏ. తచ్ఛబ్దదేశ్యము ఆ. ఇవి మఱియొక శబ్దముతో నన్వయించునపుడు తాము హ్రస్వమును బొంది మీఁదివర్ణమునకు వైకల్పికముగా ద్విత్వమును బుట్టించును. ఉ. ఈదేశము-ఇద్దేశము-ఏదేశము - ఎద్దేశము-ఆదేశము-అద్దేశము.

౨౩. కొన్నియెడల శబ్దాంతరాన్వయము లేనప్పుడును ద్విత్వము కలుగును. ఉ. ఇది-ఇద్ది-ఎది-ఎద్ది-అది-అద్ది. సంయుక్తంబు పరంబగునపుడు కలుగదు. ఆత్రోవ - ఆప్రోలు - ఆస్వర్గము.

౨౪. శ - ష - స - హ - ర - ఇవి పరములగునపుడు పైవిధి చెల్లదు. ఉ. ఆశంకరుఁడు - ఆషణ్ముఖుఁడు - ఆసేన-ఆహయము-ఆరాజు.

౨౫. ఇకారాంతంబులయిన దేశ్యాస్మద్యుష్మచ్ఛబ్ద విశేషణముల ఏకవచమునందుఁ గ్రమముగా ని-వి అను వర్ణకములు

వచ్చును. ఉ. నేను కవిని - నీవు కవివి - నేను తండ్రిని - నీవు తల్లివి. మొ.

౨౬. ఇకారాంత వ్యతిరిక్తములయిన అస్మచ్ఛబ్ద విశేషణముల యేకవచనమందు నువర్ణకంబును యుష్మచ్ఛబ్ద విశేషణముల యేకవచనమందు వువర్ణకంబును వచ్చును. ఉ. నేను భక్తుఁడను - నీవు దేవుఁడవు మొ.

౨౭. అస్మచ్ఛబ్ద విశేషణముల బహువచనమందు మువర్ణకంబును యుష్మచ్ఛబ్ద విశేషణముల బహువచనమందు రువర్ణకంబును వచ్చును. ఉ. మేము భక్తులము-మీరు పూజ్యులరు. మొ.

౨౮. ఉకారాంతశబ్దములకు ను - ము-వు - రు వర్ణకములు పరములగునపుడు అకారాదేశంబు వచ్చును.

౨౯. పైవిధి క్రియాపదంబులయందును చెల్లును. ఉ. నేను జయించుచున్నాఁడను-నీవు జయించుచున్నాఁడవు. మొ.

౩౦. సమస్తశబ్దంబులమీఁద సంబంధార్థమందు దివర్ణకంబు వచ్చును. ఉ. రాజుది - వానిది-నీది - నాది - తనది. మొ.

౩౧. నీ - నా - తా - అనువానిమీఁద సమానంబున దువర్ణంబు వికల్పంబుగ వచ్చును. ఉ. నాదుసొమ్ము - నీదుకీర్తి- తనదుమహిమ. మొ.

౩౨. తెనుఁగునందుఁ గొన్నియెడల క్రియాపద నామపదములయొక్క ఉకారంబునకు లోపంబు గలుగును. ఉ. చూడర్జనులు-వత్తుర్మనులు - కన్దెఱచి-కల్దారివి - విల్వాని-పేర్వాడి-గోర్మోసి. మొ.

౩౩. సమస్తములయిన స్త్రీలింగశబ్దములకు - టాప్ - జీప్- మొదలయిన స్త్రీప్రత్యయములు నియతములు. ఉ. సీత భక్తవత్సల-రామకృప సంతాపహారిణి-లక్ష్మి సర్వాభీష్టప్రదాత్రి. మొ.

౩౪. తెనుఁగునందును స్త్రీలింగవిశేషణములు స్త్రీలింగములు గలవిగానే యుండును. ఉ. పాలమున్నీటికూఁతురు పద్మహస్త - పుడమిచెలికూఁతురే సర్వభువనజనని. మొ.

౩౫. అప్రాణివాచక స్త్రీలింగ విశేషణము స్త్రీలింగముగలదియు లేనిదియు నగును. ఉ. శరచ్చంద్రిక మనోహర - మనోహారము. మొ.

౩౬. అ-ఇ-ఉ-అను వర్ణకములు తెనుఁగున స్త్రీలింగద్యోతకములు. గౌర-గౌరి-గౌరు-లచ్చ-లచ్చి-లచ్చు. మొ.

౩౭. త్వ ప్రత్యయార్థమందు తన వర్ణకంబు వచ్చును. ఉ. పెద్దతనము-పిన్నతనము-దొరతనము. మొ.

౩౮. ప్రాతిపదికంబుమీఁద స్వార్థమందు కవర్ణకంబు వచ్చును. ఆకవర్ణకంబు పరంబగునపుడు ఉకారాదేశంబు వచ్చును. ఉ. వెలఁది-వెలఁదుక-పొలఁతి-పొలఁతుక. మొ.

౩౯. గుణవాచకంబులగు నల్లాదులకు నవర్ణకంబగు. ఉ. నల్లన-ఎఱ్ఱన-తెల్లన - పచ్చన - చామన - తియ్యన - పుల్లన - చక్కన. మొ.

౪౦. మత్వర్థమందు పుంవాచకములకు కాఁడు ప్రత్యయంబును-స్త్రీవాచకములకు కత్తెప్రత్యయంబును వచ్చును. ఉ.చెలికాఁడు-చెలికత్తె-వన్నెకాఁడు-వన్నెకత్తె. మొ. చెలిమికలవాఁడు-చెలిమికలది-వన్నెకలవాఁడు-వన్నెకలది అని యర్థము.

౪౧. చిన్నాదులకు ఱికవర్ణకము వచ్చును. ఉ. చిన్నఱికము-పెద్దఱికము. మొ.

౪౨. దఘ్నార్థంబునందు బంటికోలఁదులగు. ఉ. మోఁకాలిబంటి-మోఁకాలికోలఁది.

౪౩. స్త్రీవాచకంబులగుచో వగాదులకు ఆఁడివర్ణకంబువచ్చును. ఉ. వగలాఁడి-చిన్నెలాఁడి. మొ.

౪౪. సంస్కృతమం దేయే యర్థంబులయం దేయే విభక్తి వచ్చునో, తెనుఁగునందు ఆయా యర్థంబులయం దాయా విభక్తి వచ్చును.

సీత సర్వోత్తమురాలు-	ప్రాతిపదికార్థమునఁ బ్రథమ.
సీతను దలఁచెద-	కర్మార్థమున ద్వితీయ.
సురలచేత నుతింపఁబడియె-	కర్త్రర్థమునఁ దృతీయ.
ఖడ్గముచేత నఱకె-	కరణార్థమునఁ దృతీయ.
దయచేత రక్షించె-	హేత్వర్థమునఁ దృతీయ.
నాకొఱ కిచ్చె-	సంప్రదానమునఁ జతుర్థి.
పాపమువలనఁ బాసె-	అపాదానార్థమునఁ బంచమి.
నీవలనఁ బ్రదికితి-	హేత్వర్థమునఁ బంచమి.

రామునిదాసుఁడు-	సంబంధార్థమున షష్ఠి.
జగములకుఁగర్త-	కర్మార్థమున షష్ఠి
వైకుంఠమందుండె-	అధికరణంబున సప్తమి.

౪౫. తెనుఁగునందుఁ గొన్నియెడల నొక విభక్త్యర్థమందు మఱియొక విభక్తి వచ్చును. ఉ. సీత నాకు వర మిచ్చె-ఇచటఁ జతుర్థ్యర్థంబున షష్ఠి-శిరమున గురుపాదుకల వహించితి-ఇచటఁ దృతీయార్థమందు సప్తమి-సుఖముండె-ఇక్కడతృతీయార్థమందుఁ బ్రథమ.

౪౬. అచేతనవాచకములయిన శబ్దములకుఁ దృతీయాసప్తమ్యర్థములయందు ద్వితీయయు-ద్వితీయార్థమందుఁ బ్రథమయు వైకల్పికముగా నగును. ఉ. కత్తిని గొమ్మను నఱకెను - కత్తిచేఁ గొమ్మను నఱకెను. ద్వారకనున్నవాఁడు - ద్వారకయందున్నవాఁడు. రథమెక్కె-రథమునెక్కె. మొ.

౪౭. ఉండిశబ్దము పరంబగునపుడు పూర్వశబ్దమునకు ద్వితీయాసప్తములగును. ఉ. వనమునుండి - వనమందుండి - బ్రహ్మలోకముననుండి. మొ.

౪౮. షష్ఠ్యంతవిశేషణమునకుఁ బ్రథమ వచ్చును. ఉ. అనఘచరితుఁడు రఘునందనునకుఁ బ్రణతి. మొ.

౪౯. విశేషణ విశేష్యంబు లితర శబ్దములచేత వ్యవధానము గలవియు నగును. ఉ. రాముఁదలఁచెద సుగుణాభిరాము నెపుడు-రామునభిరాము సద్గుణధాముఁ దలఁతు. మొ.

౫౦. తెనుఁగునందు విశేషణ గతములయిన బహువచనములకు ఏకవచనము వచ్చును. ఉ. ఇంపయిన పలుకులు-సొంపయిన సిరులు-ఇష్టమగు పదార్థములు. మొ.

౫౧. తెనుఁగునందును ద్విగుసమాసము-కర్మధారయసమాసము-తత్పురుష సమాసము-ద్వంద్వసమాసము - బహువ్రీహి సమాసము-ఉపమాన సమాసము-ఉత్తరపద లోపసమాసము-రూపకసమాసము మొదలగు సమాసములు కలవు.

ముచ్చిచ్చు-మువ్వన్నె-ముక్కాక.	మొ. ద్విగువు.
నల్లగలువ-తెల్లదమ్మి.	మొ. కర్మధారయము.
మల్లెపువ్వు-దొంగయలుకు.	మొ. తత్పురుషము.
తల్లిదండ్రులు-అన్నదమ్ములు.	మొ. ద్వంద్వము.
అలరువిల్తుఁడు-నలువ.	మొ. బహువ్రీహి.
చిగురుఁగేలు-జుంటిమోవి.	మొ. ఉపమానపూర్వపదము.
కేలుదమ్మి-రాచసింగము.	మొ. ఉపమానోత్తరపదము.
జవ్వాజిసెట్టి-వంటలరంగమ్మ.	మొ. ఉత్తరపదలోపము.
కన్నుగలువ-కౌనుమిన్ను.	మొ. రూపకము.

౫౨. సమాసాంత ప్రత్యయవిధులు ఔపవిభక్తికములవలెఁ జేయఁదగినవి. ఉ. అలరువిల్తుఁడు-వాలుగంటి - తమ్మిచూలి నలువ. మొ.

౫౩. కేవలాంధ్రపదములతోఁగూడిన సమాసమును సమాసకమందురు. ఉ. నిండుపున్నమనాఁటిజాబిల్లి వెన్నెల తేటతియ్యని క్రొమ్మావి తోఁట నీటు. మొ.

౫౪. సమాసకావయవములయిన శబ్దములయందు విభక్తి మొదలయినవానికి లోపము వచ్చును. ఉ. వేల్పుదొర - రాచకొమరుఁడు. మొ. మొదలగు అని యన్నందువలన తమ్మికంటి ఇత్యాదులయం దుపమావాచకలోపంబును-వేల్పులచెట్టు-మావులతోఁట ఇత్యాదులయందు యొక్కశబ్దమాత్రము లోపంబును గ్రహింపఁబడును.

౫౫. సంస్కృతాంధ్రపదములతోడఁ గూడిన సమాసంబు మిశ్రసమాసంబు. ఉ. పద్మాకరపుఁ దావిచెలువు - పాలకడలి పట్టి రామణీయకము. మొ.

౫౬. ఆఅక్షరములవఅకును తెనుఁగుపదము సంస్కృతపదముతో సమసించి కర్మధారయ మగును. ఉ. వాఁడి మయూఖములు-వేఁడి పయోధాగలు-కలికి భుజంగ కన్యలు. మొ.

౫౭. అనేకములయిన సంస్కృత శబ్దములు తెనుఁగు శబ్దములతోడను - తెనుఁగుశబ్దములు సంస్కృత శబ్దములతోడను యథేచ్ఛముగాఁ దమ తమవిభక్తివికారములతో సమసించుచున్నవి. ఉ. తెలిదమ్మి కంటిగేహిని పుట్టినింటి సంపత్తి పెంపు కలువకంటి కటాక్షంపు గుంపులు. మొ.

అభ్యాసము.

హలంతములననేమి? అవి యెన్ని విధములు? గుణవర్ధణ శబ్దములను కొన్నిటిఁ జెప్పుము. అగుణవర్ధణశబ్దములను కొన్ని

చెప్పుము. కకుప్ -దిక్ - వాక్ - రాట్ - సుహృదమ్-అనడ్వాహమ్-వీనికిఁ దెలుఁగున నగురూపంబు లెవ్వి? ఇమనిచ్ ప్రత్యయాంతములకుఁ గొన్ని యుదాహరణములు వక్కాణింపుము. పథిన్-బుభుక్షిన్-అప్-వీనికిఁ దెలుఁగు రూపములు చెప్పుము. వాఁడు-వీఁడు-ఎవఁడు-వీనికి స్త్రీలింగరూపము లెవ్వి? ఆ తావి-ఈ దేశము - ఏ అమరులు - ఆ పట్టణము అని యుండునపుడు సమసనరూపము లెట్లుండును? నేను భక్తుఁడను - అనునపుడు రూప మెట్లు వచ్చునో సూత్రములు చెప్పి రూపింపుము. అప్రోలు-అస్వర్గము - ఆబుషి - అనురూపంబులు సాధువులా? తెనుఁగున స్త్రీప్రత్యయము లెవ్వి? తద్ధితాంతము లెవ్వి? కారకము లెవ్వి? సమాసము లెన్నివిధములు? ముచ్చిచ్చు - తెల్లగుఱ్ఱము-చెట్టుకొమ్మ-కలువకంటి-ఈ సమాసములకుఁ బేళ్లెవ్వి?

హలంతపరిచ్ఛేదము సంపూర్ణము.

క్రియాపరిచ్ఛేదము.

---

౧. ఉపకృతి-పరిణతి-సంవృతి అని తత్సమక్రియలు మూఁడు విధములు గలవి.

౨. పుష్-ణు మొదలైనవి ఉపకృతి క్రియలు. భూ - జి మొదలైనవి పరిణతి క్రియలు. రంజి-వసి మొదలైనవి సంవృతి క్రియలు.

౩. ఉపకృతిక్రియ ఘుఙ్ - క్తిన్ మొదలైన కృత్ప్రత్యయము లంతమందుఁగలదియై ప్రకృతియగును. ఉ. పోష - నుతి - స్తుతి. మొ

౪. పరిణతిక్రియ అయ్-అవ్ - అర్ అనువానితోఁగూడి ప్రకృతియగును. ఉ. జయ్-క్షయ్-సంశ్రయ్ - అనుభవ్ -పరిభవ్ - అపహ్నవ్ - భర్ - వర్ - హార్. మొ.

౫. సంవృతిక్రియ ఉపదేశకాలమందు సిద్ధమైన స్వరూపముతోడఁగూడి ప్రకృతియగును. ఉ. రంజ-వన-అర్థ - గర్వ గణ-దండ-భజ. మొ.

ఈమూఁడువిధములైనక్రియలకు భేద మెట్లెఱుఁగవలయును?

౬. తద్ధర్మ వర్తమానభూత భవిష్య దర్థకములని క్రియలు నాల్గువిధములు గలవియగును.

తద్ధర్మమనఁగా భూతాద్యర్థత్రయ విలక్షణమైన కొండొక యర్థవిశేషము.

౭. మూఁడు విధములైన క్రియాపదములకును స్వార్థమందును - ణిజర్థమందును ఇంచు అనునాగమం బంత్యావయవముగా వచ్చును. ఉ. పోషించు-పోషింపించు. మొ.

౮. దేశ్యక్రియలకు ణ్యర్థంబునమాత్ర మీయాగమంబు వచ్చును. ఉ. కొట్టించు-రావించు. మొ.

౯. సమస్త క్రియలకు వర్తమానార్థమందు చువర్ణంబు ఆగమంబుగా వచ్చును.

౧౦. క్రియలకు వర్తమానార్థమందు ఉన్న అను శబ్దంబును భవిష్యదర్థంబున కల అను శబ్దంబును అనుబంధము లగును.

౧౧. మహత్తు కర్తయైనపుడు ఉన్న అనుశబ్దమునకు దీర్ఘంబు వచ్చును.

౧౨. మహత్తు కర్తయైనపుడు వర్తమానార్థమందును - భవిష్యదర్థమందును-వ్యతిరేకార్థమందును క్రియాపదంబుల ప్రథమ పురుషైక వచనంబునకు డువర్ణకంబు వచ్చును. ఉ. పోషించుచున్నాఁడు-వండుచున్నాఁడు-వండఁగలఁడు-వండఁడు. మొ.

౧౩. అనుబంధము - ప్రార్థనార్థ - ణిచ్చు - వ్యతిరేకార్థము-తుమున్నర్థము ఇవి పరమగునపుడు ఇంచుగాగమసంబంధి యగు చకారంబునకు పకారాదేశంబు వచ్చును. ఉ. పోషింపఁగలఁడు-పోషింపుము- పోషింపింపుము-పోషింపఁడు-పోషింపక వండింపఁగలఁడు. మొ.

౧౪. అమహత్తు కర్తయైనపుడు వర్తమానార్థకప్రథమపురుషైకవచనబహువచనములకుఁ గ్రమంబుగ ది-వి అను వర్ణకంబులును - భవిష్యదర్థమందును - వ్యతిరేకార్థమందును ప్రథమ పురుషైకవచన బహువచనములకు దు-వు అను వర్ణకంబులును వచ్చును. ఉ. పోషించుచున్నది - పోషించుచున్నవి. వండుచున్నది - వండుచున్నవి. పోషింపఁగలదు - పోషింపఁగలవు. వండఁగలదు-వండఁగలవు. పోషింపదు - పోషింపవు - వండదు- వండవు. మొ.

౧౫. సమస్తక్రియలయందును అన్ని యర్థములయందును మధ్యమ పురుషైకవచనమునకు వువర్ణకంబును-ఉత్తమపురుషైక వచనబహువచనములకు ను-ము వర్ణకంబులును-తక్కిన బహువచనములకు రువర్ణకంబును వచ్చును. ఉ. పోషించుచున్నావు-పోషింపఁగలవు - పోషింపవు - పోషింతువు - పోషించుచున్నాను-పోషించుచున్నాము - పోషింపఁగలను - పోషింపఁగలము-పోషింపను- పోషింపము-పోషింతును - పోషింతుము- పోషించుచున్నారు - పోషించుచున్నారు - పోషింపఁగలరు - పోషింపఁగలరు-పోషింపరు - పోషింపరు- పోషింతురు- పోషింతురు - వండుచున్నావు - వండుచున్నాను- వండుచున్నాము-వండుచున్నారు. మొ.

౧౬. భూతార్థమందును - తద్ధర్మార్థమందును ప్రథమపురుషైకవచనంబునకు లోపంబు వచ్చును.

౧౭. భూతార్థమందు ప్రథమపురుషైకవచనంబున ధాత్వంతోకారంబునకు ఎకారాదేశంబు వచ్చును. ఉ. పోషించెను-పోషించును - వండెను - వండును. మొ.

౧౮. భూతార్థమందును - క్త్వా ప్రత్యయార్థమందును - క్రియాంత్య వర్ణమునకు ఇకారాదేశంబు వచ్చును. క్త్వా. ఉ. పోషించి-వండి. మొ.

౧౯. భూతార్థక మధ్యమోత్తమపురుషములయందు తివర్ణంబును-తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనముతప్పఁ దక్కిన పురుషములయందు దువర్ణంబును వచ్చును. త. ఉ. వండుదురు. వండుదువు - వండుదురు - వండుదును- వండుదుము.

౨౦. భూతార్థక క్రియాపదంబులమీఁది వు-రు - ను-ము అను వర్ణకములయందలి ఉకారమునకు ఇకారాదేశంబు వచ్చును. పోషించిరి-పోషించితివి-పోషించితిరి-పోషించితిని - పోషించితిమి-వండిరి - వండితివి. మొ.

౨౧. వ్యతిరేకార్థమందును భవిష్యదర్థమునందును తుమున్నర్థమందును క్రియాంత్యవర్ణమునకు అకారాదేశంబువచ్చును ఉ. వండఁడు-వండఁగలఁడు-వండన్. మొ.

౨౨. తద్ధర్మార్థమందు దువర్ణంబు పరంబగునపుడు ఇంచుగాగమసంబంధి చువర్ణకంబునకు లోపంబును - బిందుపూర్వక

దువర్ణకంబునకు తువర్ణాదేశంబును వైకల్పికముగా నగును. పోషింతురు-పోషింతువు-పోషింతురు - పోషింతును-పోషింతుము-వండింతురు. మొ.

౨౩. తద్ధర్మార్థకరూపాంతరంబునఁ గ్రియాంత్యవర్ణంబునకు ఎకారాదేశంబును - ప్రథమపురుషైకవచనమందు ద్రుతాంతంబులగు-డి-డు వర్ణకంబులును-రు-వు-ను-ము వర్ణకములు పరములగునపుడు దకారంబు వచ్చును. ఉ. పోషించెడిన్-పోషించెడున్ - పోషించెదరు-పోషించెదవు-పోషించెదరు-పోషించెదను-పోషించెదము-వండెడిన్-వండెడున్-వండెదరు. మొ.

౨౪. ప్రార్థనార్థక మధ్యమపురుషైకవచన బహువచనములకుఁ గ్రమముగా ము-డు వర్ణకంబులు వచ్చును. ఉ. పోషింపుము-పోషింపుఁడు-వండుము-వండుఁడు. మొ.

౨౫. ఏకవచనమునందు వచ్చునట్టి మువర్ణకము హల్లుపరంబగునపుడు వైకల్పికంబుగ లోపించు. ఉ. పోషింపుము నీవు-పోషింపు నీవు-వండుము నీవు-వండు నీవు. మొ.

౨౬. ప్రార్థనార్థక ము-డు వర్ణకంబులకంటె - అ - ఆ - ఇ - ఈ-లు వైకల్పికంబుగఁ బ్రయోగింపఁబడును. ఉ. పోషింపుమ-పోషింపుఁడ-పోషింపుమా - పోషింపుఁడా-పోషింపుమి-పోషింపుఁడి - పోషింపుమీ - పోషింపుఁడీ - వండుమ-వండుఁడ -వండుమా-వండుఁడా-వండుమి-వండుఁడి - వండుమీ - వండుఁడీ. మొ.

౨౭. వ్యతిరేకార్థక మధ్యమపురుషంబునకు ఎ-ఏ-ఒ-ఓ-అయ్యా-అమ్మ అనునవి ప్రార్థనాద్యోతకములు గా వచ్చును. ఉ. పోషింపవె - పోషింపరె-పోషింపవే - పోషింపరే-పోషింపవొ-పోషింపరొ - పోషింపవో - పోషింపరో - పోషింపవయ్యా-పోషింపరయ్యా - పోషింపవమ్మ - పోషింపరమ్మ- వండవె- వండరె-వండవే-వండరే-వండవొ - వండరొ-వండవో - వండరో-వండవయ్యా-వండరయ్యా-వండవమ్మ-వండరమ్మ. మొ.

౨౮. ఉభయకర్తృక ప్రార్థనార్థకంబునకు మువర్ణకంబు పరంబగునపుడు దకారంబు పూర్వాగమంబుగా వచ్చును. ఉ. పోషింపుదము-పోషింతము-వండుదము. మొ.

౨౯. వ్యతిరేక ప్రార్థనార్థకంబున ము - డు వర్ణకంబులు పరంబగునపుడు కువర్ణకంబు పూర్వాగమంబుగా వచ్చును. ఉ. పోషింపకుము-పోషింపకుఁడు-వండకుము-వండకుఁడు. మొ.

౩౦. సమస్తక్రియాపదముల యంతమందు భావార్థమున టువర్ణకంబు వచ్చును. ఉ. పోషించుట-వండుట. మొ.

౩౧. వ్యతిరేకభావార్థమందు మివర్ణకంబు వచ్చును. ఉ. పోషింపమి-వండమి. మొ.

౩౨. క్త్వార్థక రూపముమీఁద అకారంబును కవర్ణకమును వచ్చి వ్యతిరేకక్త్వార్థకమగును. ఉ. పోషింపక-వండక. మొ.

౩౩. ధాతువుమీఁద ద్రుతసహితంబగు చువర్ణకము వచ్చి శత్రర్థకమగును. ఉ. పోషించుచున్-వండుచున్. మొ.

౩౪. ధాతువుమీఁద ద్రుతసహితంబగు డువర్ణకము వచ్చి ఆసంఖ్యార్థకమగును. ఉ. పోషించుడున్-వండుడున్. మొ.

౩౫. ధాత్వంతోకారమునకు ఇకారాదేశంబును - ద్రుతసహిత నకారంబును వచ్చి చేదాద్యర్థకమగును. ఉ. పోషించినన్-వండినన్. మొ.

౩౬. ధాతువుమీఁద చువర్ణకము ఉన్న అనుదానితోఁ జేరి వచ్చి వర్తమానార్థకవిశేషణమును - క్త్వార్థకక్రియారూపముమీఁద నవర్ణకము వచ్చి భూతార్థకవిశేషణమును - తుమున్నర్థక క్రియారూపనుమీఁద కల అనునది వచ్చి భవిష్యదర్థక విశేషణమును-ధాతురూపమును మీఁద ఎడి-ఎడు ప్రత్యయములు వచ్చిన రూపములును తద్ధర్మార్థక విశేషణములగును. ఉ. పోషించుచున్న - వండుచున్న-పోషించిన-వండిన-పోషింపఁగల-వండఁగల - పోషించు - పోషించెడి-పోషించెడు-వండు-వండెడి-వండెడు. మొ.

౩౭. ధాతువుమీఁద అకారమును నివర్ణకంబునువచ్చి వ్యతిరేకార్థక విశేషణమగును. ఉ. పోషింపని-వండని. మొ.

౩౮. క్రియలకు కర్మార్థమందు పడుశబ్దం బనుబంధకంబగును. దానిమీఁద గర్తృప్రయోగమునకువలె ఉన్నాను బంధము మొదలగు కార్యములు వచ్చును. పోషింపఁబడుచున్నాఁడు-పోషింపఁబడియెను-పోషింపఁబడఁగలఁడు-వండఁబడుచున్నాఁడు వండఁబడియెను - వండఁబడఁగలఁడు. మొ.

౩౯. ణిజర్థకమునకు మునుపటివలె నించుగాగమంబును అనుబంధాదులును వచ్చును. ఉ. పోషించుచున్నాఁడు-వండించుచున్నాఁడు. పోషించెను-వండించెను. మొ.

కొన్ని ధాతువులు నానావిధములుగా ణిజంతము లగుచున్నవి.

ధాతువు-ప్రేరణకర్త్రర్థకము	ధాతువు-ప్రేరణకర్త్రర్థకము
కడుచు-కడపు	పూను-పూనుచు-పూనించు
విఱుగు-విఱుచు	తేలు-తేలుచు-తేలించు
మేయు-మేపు	కుదురు-కుదురుచు-కుదిరించు
లేచు-లేపు	విను-వినుచు-వినిపించు
తెలియు-తెలుపు	మను-మనుచు-మనిపించు
తిరుగు-త్రిప్పు	అడఁగు-అడఁచు-అడఁగించు
తునుఁగు-త్రుంచు	కరఁగు-కరఁచు-కరఁగించు
తిను-తినుపించు	కలఁగు-కలఁచు-కలఁగించు
పడు-పఱుచు	ఉడుగు-ఉడుపు-ఉడిగించు. మొ.

౪౦. క్రియాఫలంబుకర్తృగామియగునపుడుకొనుధాతువు ధాతువునకనుప్రయుక్తంబగు. కొనుధాతువు పరంబగునపుడు ధాత్వంతోకారమునకు ఇకారంబు వైకల్పికముగా నాదేశంబగును. ఇదియ యాత్మనేపదార్థంబు. ఉ. పోషించుకొనుచున్నాఁడు-వండుకొనుచున్నాఁడు - పోషించుకొనుచున్నాఁడు - వండికొనుచున్నాఁడు. మొ.

౪౧ ధాతుభిన్నంబయిన శబ్దంబుమీఁద ధాతుత్వమును వివక్షించునపుడు ఇంచు-ఈగాగమంబు వచ్చును. ఉ. పల్లవించె-చిగిరించె. మొ.

౪౨. భూత తద్ధర్మార్థములయందు పశుపక్ష్యాది తిర్యక్కులును అచేతనంబులును గర్తలగునపుడు బహువచనం బేకవచనంబే యగును. ఉ. చిలుకలు రంజిల్లెన్ - చివుళ్లు విలసిల్లెన్ - చిలుకలు రంజిల్లున్ - చివుళ్లు విలసిల్లున్. మొ.

౪౩. అయంతంబుగానిదియై - లఘువయిన యొక యక్షరము పూర్వమునందుఁగల క్రియయొక్క అంత్యంబైన వర్ణంబునకు ఇకారాగమంబు వైకల్పికంబుగ వచ్చును. ఉ. ఘటించె-ఘటియించె-నటించె-నటియించె-వధించె-వధియించె. మొ.

౪౪. రంజఘుట ఇత్యాద్యకర్మక ధాతువుల యించుగాగమ సంబంధిబిందు చకారంబులకు రెండు లకారంబులు సంశ్లిష్టంబులై యాదేశంబులగును ఉ. రంజిల్లు-ఘుటిల్లు-విస్తరిల్లు. మొ. తద్భవములందును గలదు. ఉ. ఆవటిల్లు - నివ్వటిల్లు. మొ.

౪౫. ద్విత్వంబులేకయును ప్రయోగంబులు గలవు. ఉ. రంజిలు - నివ్వటిలు.

౪౬. రంజి ఘుట ధాతువులకు ణిచ్చు పరంబగునపుడు లద్వయాదేశంబు గలదు. ణిజర్థించుగాగమము పరమగునపుడు లకారద్వయాదేశయోగ్యంబు స్వార్థించు గాగమమునకు

లోపంబు గలుగును. ఉ. రంజించె మమ్ము-ఘటించె నత్కార్యము. మొ.

౪౭. తత్సమ క్రియలకువలె దేశ్యక్రియలకును అనుబంధాదులు వచ్చును.

౪౮. క్రియాపదంబులమీఁద ఏకార ఆకారములు ప్రశ్నద్యోతకములుగా వచ్చును. ఉ. నన్నుఁజూచితివే - నన్నుఁబ్రోచితివా? మొ.

౪౯. సందేహార్థమందు ఓకారంబు వచ్చును. ఉ. చూచునో-చూడఁడో? మొ.

౫౦. ఆశీరర్థంబున ధాతువునకు ఎడు, త, వర్ణకంబులు వచ్చును. ఉ. పోషించెడున్ - పోషించుతన్ - వండెడున్ - వండుతన్. మొ.

౫౧. తద్ధర్మార్థకముకంటె కాత-కావుత-కాక అనునవి ఆశీరర్థంబున ననుప్రయుక్తంబులగును. ఉ. పోషించుఁగాతన్- వండుఁగాతన్-పోషింతురుగాతన్ - వండుదురుగాతన్-వండుఁగావుతన్ - వండుదురుగావుతన్. మొ.

౫౨. ఒకానొకచోఁ గేవలతద్ధర్మార్థకంబును ఆశీరర్థంబునం బ్రయోగింపఁబడును. ఉ. నాయఘంబులఁ బోఁగొట్టునంద నుతుఁడు. మొ.

౫౩. ప్రథమాదిపురుషములందును - వర్తమానాది అర్థములయందును - ఏకవచనాదివచనములయందును వర్ణాగమంబు

విశేషముగా వచ్చును. చేసెను - చేసిరి-చేసెడిని - చేసెదును-చేసెదరు-చేసి-చేసినను-చేసిన. ఉన్నాఁడు-ఉన్నారు - ఉంటివి-ఉంటిరి-ఉందురు-ఉందము - ఉంట-ఉన్నను-ఉంచుచున్నాఁడు-ఉంచుచున్నారు రాఁగలఁడు - రాఁగలరు-వత్తురు-రమ్ము-రండు-వత్తము-రాఁడు-రారు-రాకుము-రాకుఁడు-రప్పించుచున్నాఁడు-రావించుచున్నాఁడు-రప్పించుచున్నారు - రావించుచున్నారు-చూడఁగలఁడు-చూడఁగలరు - చూతురు- చూడుము-చూడుఁడు-చూడఁడు-చూడరు - చూడమి. కలఁడు- కలరు - లేఁడు-లేరు-లేమి-లేక. మొ.

అభ్యాసము.

ధాతువులెన్ని విధములు? తత్సమక్రియ లెన్నివిధములు? ఈక్రింది పదములలోని తత్సమదేశ్య క్రియలను వివరించి చెప్పుము. చేయు-సృజించు-కొట్టు-రంజించు - వ్రాయు - బోధించు - తెగించు - తిరియు - మురియు-కోయు - నయించు - అనుసరించు - సంభవించు - పులకరించు - ఆవులించు-అంగలించు-త్రెంచు. మొ.

క్రిందిపదములలోని ప్రథమమధ్యమోత్తమపురుషములను వివరింపుము. మఱియును కాలములను-అర్థములను - వచనములను సయితము వివరింపుము.

నుతించుచున్నాఁడు- వ్రాయుచున్నాఁడు-చూచుచున్నావు-కోయుచున్నాము-తీయుము-వండవు - వ్రాయకుము -అందము-

చేయుదము - వండెదుర్ - వండెదిర్ - వండుర్ - వండఁగలవు- వండను - వండము-కోయను - చూచెర్-చూచితిని-చూచితివి.

ఈ క్రిందిపదము లేయేయర్థములయందు వచ్చినవో చెప్పుము.

వ్రాయుట-వ్రాయర్-వ్రాసినర్ - వ్రాయు - వ్రాయుచుర్- వ్రాయమి-వ్రాసెడి-వ్రాయుచున్న - వ్రాయఁగల - వ్రాసిన-వ్రాయుదుర్.

ఈ క్రిందిపదములను సూత్రములు చెప్పి నిర్వచింపుము.

వండని - పోషించుచున్నాఁడు - వండఁడు - చేయుర్-వ్రాసి- పోషింపుము - పోషింపించు-పోషింపఁబడఁడు-పోషించుకొను- పోషింపింపఁబడుచున్నాఁడు.

భవిష్యదర్థమందు వచ్చునట్టి యనుబంధమేమి? వర్తమానార్థమందేది?. తద్ధర్మము-భూతము-భవిష్యత్తు-వర్తమానము వీనిని నిర్వచింపుము. భావార్థము - చేదర్థము-తుమున్నర్థము - వ్యతిరేకక్త్వార్థము - ప్రార్థనార్థము వీనియందు వచ్చునట్టివర్ణకములను జెప్పుము.

చిలుకలు రంజిల్లెర్ - చివుళ్లు విలసిల్లుర్ - వీనిమీఁదఁ గొంత చర్చ చేయుము.

క్రియాపరిచ్ఛేదము సంపూర్ణము.

చెన్నపురి: 'ఆదిసరస్వతీనిలయ'ప్రెస్సున ముద్రితము.—1916.

		రూ.	అ.
		ప్రతి 1-కి రూ.	అ.
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కగ ముద్రితము	...	0	10
మార్కండేయపురాణము, మారనకృతము	...	1	12
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకుముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది గిల్టుబైండు... 2 వాల్యములు అత్యుత్తమప్రతి	...		0
మనుచరిత్ర, సటీక	...	2	0
వసుచరిత్ర విమర్శనము	...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు	...	4	0
ఆముక్తమాల్యద, ,,	(అచ్చగుచున్నది.)		
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	...	0	10
డిటో కాలికోబైండు	...	0	14
హరవిలాసము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	2
రామాభ్యుదయము	...	1	4
డిటో కాలికోబైండు	...	1	10
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	...	1	8
డిటో కాలికోబైండు	...	1	12
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము	...	0	8
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర	...	1	6
,, కాలికోబైండు	...	1	14
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	...	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	...	0	4
,, కాలికోబైండు	...	0	8
పారిజాతాపహరణము, మేలుకాకితములు, చిన్నసైజు, క్రొత్తకూర్పు		0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0	12
డిటో మేలుప్రతి, కాలికోబైండు	...	1	2
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	...	0	8
డిటో కాలికోబైండు	...	0	14

END OF
TITLE